నేటి దినపత్రిక **సూర్య** ఉత్తరాంధ్ర

ఆదివారం 12-1-2025 పేజీలు 6

www.suryaa.com

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం విజయనగరం శ్రీకాకుళం






# కైలాసగిరిపై వీఎంఆర్డీఏ ఛైర్మన్ ఆకస్మిక తనిఖీలు

## నిబంధనలను ఉల్లంఘించిన బ్యాటరీ కార్ల నిర్వాహకులకు షోకాజ్ నోటీసులు జారీచేయాలంటూ ఆదేశం

**విశాఖపట్నం, జనవరి 11, మేజర్‌న్యూస్**

పర్యటకరంగంలో విశాఖకే మణిహారంగా నిలిచే కైలాసగిరి పర్యాటక ప్రాంతంలో వి ఎం ఆర్ డి ఏ ఛైర్పర్సన్ ఎం వి ప్రణవ్ గోపాల్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శనివారం ఉదయం ఆయన కైలాసగిరి వచ్చి సందర్శకులు, పర్యాటకులతో మాట్లాడి అక్కడ కల్పించాల్సిన వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, సందర్శకుల సూచనల మేరకు పారిశుధ్యం మెరుగ్గా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. సందర్శకుల సౌలభ్యంకొరకు ఇటీవల ఏర్పాటు చేసిన బ్యాటరీ కార్ల నిర్వాహకులు వి ఎం ఆర్ డి ఏ నిర్దేశించిన ధరల కంటే ఎక్కువ వసూలు చేస్తున్నందుకు వారికి షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. వ్యాపారులు ఎవరైనా నిర్దేశించిన రుసుములకంటే ఎక్కువ వసూలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

**చిన్నారులతో మాటా మంతీ..**

ఈ పర్యటనలో భాగంగా కైలాసగిరి సందర్శనకు వచ్చిన ఆశ్రమం చిన్నారులతో ఆయన కొంత సేపు ముచ్చటించారు. కొంత మంది చిన్నారులను తన సొంత ఖర్చుతో సర్క్యులర్ రైల్ లో తీసుకువెళ్ళారు. దీంతో చిన్నారులు సంతోషించి ఛైర్పర్సన్ ఎం వి ప్రణవ్ గోపాల్ కు ధన్యవాదాలు చెప్పారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో ఆయనతో పాటు జాయింట్ కమిషనర్ కె రమేష్ ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు



# పల్లెకు పోతున్న పట్నం..!

## సొంతూళ్లకు తరలి వెళ్తున్న జనం -వేలాడుతూ రైళ్లు, బస్సుల్లో ప్రయాణాలు -ఛార్జీలు పెంచేసిన ప్రైవేట్ ఆపరేటర్లు -వినియోగదారులతో దుకాణాల కళకళ -కాక పుట్టిస్తున్న ధరలు, జీఎస్టీ బాదుడు

**విశాఖపట్నం, జనవరి 11, మేజర్‌న్యూస్**



విశాఖలో సంక్రాంతి సంబరాలు ఆరంభమయ్యాయి. ఇక్కడ వున్న వారు తమ తమ సొంతవూర్లకు పయనమౌతుండగా, వేరే ప్రాంతాల్లో వున్న ఇక్కడ వారు విశాఖకు తరలివస్తున్నారు. దీంతో రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్సు, విశాఖ విమానాశ్రయాల్లో తీవ్ర రద్దీ ఏర్పడింది. సంక్రాంతి పురస్కరించుకొని రైల్వే, ఆర్టీసీ అధికారులు ప్రత్యేకంగా సర్వీసులు తిప్పుతున్నప్పటికీ అవి ఏ మూలకు చాలడం లేదు. దీంతో పలువురు ప్రయాణీకులు ప్రయివేటు వాహా నాలను ఆశ్రయిస్తున్నారు. సందట్లో సడేమియా అన్నట్టుగాప్రయివేటు ఆపరేటర్లు పెద్ద ఎత్తున ఛార్జీలు వసూళ్లు చేస్తున్నారు. అయితే అవసరం తమది కావడం, రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రయాణీకులు కూడా ఏమాత్రం వెనక్కుతగ్గకుండా ఆయా ప్రయివేటు వాహానాల్లోనే ప్రయాణిస్తున్నారు. గంటలు తరబడి నిరీక్షణ, ఆ తరువాత బస్సులు, రైళ్లలో రద్దీగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం, జిల్లాలకు చెందినవారితో పాటు, మన రాష్ట్రం, ఇతర రాష్ట్రాలకు చెందిన వారు ఉద్యోగం, చదువు, వ్యాపారం ఇతరత్ర కారణాలతో అత్యధిక మంది ఇక్కడ వున్నారు. అయితే ఆనవాయితీగా వారు సంక్రాంతికి తమ తమ స్వంత ప్రాంతాలకు వెళ్తారు. ఆదివారం సెలవు దినం కావడంతో, ఈ నెల 13,14,15 తేదీల్లో భోగి, సంక్రాంతి, కనుమ జరుగుతుండడం పెద్ద ఎత్తున జనం తమ తమ ఊర్లకు తరలివెళ్లారు. దీంతో రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్సులో ఇసుకవేస్తే రాలనంత ప్రయాణి కులతో కిటికిటలాడుతోంది. శుక్రవారం సాయంత్రం నుంచి ప్రయాణాలు ఊపందు కున్నాయి. శని, ఆదివారాల్లో ఈ రద్దీ మరింతగా ఉండనుంది. ప్రయాణికుల రద్దీతో రైల్వేస్టేషన్లు, బస్ స్టేషన్లు నిండిపోయాయి. సుదూర ప్రాంతాల నుంచి వస్తోన్న రైళ్లు అన్నీ ఎప్పుడో నిండిపోగా ఇప్పుడు ఊరెళ్లే వారికి ప్రత్యేక రైళ్లపైనే ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. దక్షిణ మధ్య రైల్వే కూడా ప్రత్యేక రైళ్లను నడిపిస్తున్నా కూడా రైళ్లు లేవని అంటున్నారు. మరోవైపు, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయ నగరం, నర్సీపట్నం, కాకినాడ, అమలాపురం, భీమవరానికి అదనపు బస్సు సర్వీసులు కేటా యించామని ఆర్టీసీ అధికారులు తెలియజేశారు.



**షాపింగ్స్‌తో బిజిబిజీ..**

నగరంలోని దాదాపు అన్ని దుఖాణాలు వినియోగదారులతో కళకళ లాడుతోంది. సంక్రాంతి శోభ కొట్టిచ్చినట్టు కనిపిస్తోంది. పలు వస్త్ర, జ్యూయలరీ, గృహోపకరణ దుకాణాలు, సెల్ పాయింట్స్ ఇలా దాదాపు అన్ని దుకాణాల్లో విని యోగదారులు తాకిడి పెరిగింది. పలు ప్రముఖ దుకాణాల్లో వినియోగదారులు షాపులోపలికి వెళ్లి, తిరిగి రావడానికి గంటలు తరబడి వ్యవధి పడుతుండడం బట్టి రద్దీ ఏమేరకు వుందో అర్ధమౌతోంది. వినియోగ దారులను ఆకట్టుకునేందుకు ఈసారి దుకాణదారులు కూడా ఆకర్షణీయమైన సరుకు పెద్ద ఎత్తున అందుబాటు లోకి తీసుకురావడంతో మిగతా 2లో

## శ్రీశంబర పోలమాంబ అమ్మవారి జాతరలో

# పటిష్టంగా బందోబస్తు

## ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదన్న జిల్లా ఎస్ పి ఎస్ వి మాధవ్ రెడ్డి





**పార్వతీపురం/ మక్కువ, జనవరి 11, మేజర్‌న్యూస్ :**

శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి జాతర సందర్భంగా పటిష్ట బందోబస్తు విధి విధానాలు పై పోలీసు అధికారులుతో సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశాలు చేసిన జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి,ఐపిఎస్ అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని భక్తులకు సురక్షితమైన సులభమైన దర్శనం చేసుకునే విధంగా మిగతా 2లో

# వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**విశాఖపట్నం, జనవరి 11, మేజర్‌న్యూస్**

రాష్ట్ర మాహిళ విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి ఆధ్వర్యంలో శనివారం కృష్ణ కాలేజీ రోడ్డులో వున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ ఈ ఏడాది అందరికీ మంచి జరగాలని,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, సంక్రాంతి అంటే రైతుల పండుగని తెలిపారు. రాష్ట్రంలో గడచిన ఏడు నెలలుగా వ్యవస్థలను నీరు గార్చారని, రైతులకు అన్యాయమే జరుగుతోందని అన్నారు. సంక్రాంతి రైతుల పండుగ అయినప్పటికీ ఆనందంగా ఉండే పరిస్థితులు లేవు, రైతులను ఆదుకోవడంలో పూర్తిగా ప్రభుత్వం విఫల మైందని పేర్కొన్నారు. రాష్ట్రంలో రెవెన్యూ పడిపోయిందని, రొటేషన్ లేదని, ఉమ్మడి విశాఖ జిల్లాలో చెరకు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఇప్పటివరకు గోవాడ షుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ మొదలుపెట్టలేదని, రాష్ట్రంలో సంక్రాంతి కల్లా గుంతలు లేని రోడ్లన్నారు ప్రచారానికి ఆ అంశాన్ని వాడుకున్నారని ఇద్దేవా చేశారు. కానీ అనకాపల్లి, నర్సీ పట్నం రోడ్లలో ఎక్కడికి వెళ్లినా రోడ్లన్నీ గోతులే కనిపిస్తున్నాయన్నారు. పెద్ద ఎత్తున మహిళా నాయకురాలు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో శాసనమండలి సభ్యురాలు వరుదు కళ్యాణి , మాజీ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ , కరణం ధర్మశ్రీ, మిగతా 2లో



# పనులు త్వరితగతిని చేపట్టాలి

## భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తాం -అవసరాన్ని బట్టి నడక వంతెనలను కూడా ఏర్పాటు చేస్తాం : శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్

**శ్రీకాకుళం, జనవరి 11, మేజర్‌న్యూస్**

రానున్న రథసప్తమి దృష్ట్యా నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అధికారులకు సూచించారు. నగరంలోని అరసవల్లిలో అభివృద్ధి పనుల్లో భాగంగా తొలగించిన భవనాలను శనివారం ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం రథసప్తమిని రాష్ట్ర పండుగగా గుర్తించడం జిల్లా వాసుల అదృష్టమని పేర్కొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల వాహనాలను పార్కింగ్ చేసే స్థలము, క్యూ లైన్లో వచ్చే సామాన్య భక్తులకు సాధారణ దర్శనం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ పరిసరాలను పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలకు అందుబాటులో తాగునీరు, ప్రసాదాలు ఉంచాలని అధికారులకు చెప్పారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారని వారి ఆలోచనలకు అనుగుణంగా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని తెలిపారు. ఆలయ పరిసరాలను పోలీసులతో కలిపి పరిశీలించి ఎమ్మెల్యే పలు సూచనలు సలహాలు అందించారు. ఈయనతో పాటు ఆలయ ఈవో భద్రాద్రి, డిఎస్పి వివేకానంద, సీఐ పైడపు నాయుడు, ఎస్సైలు పాల్గొన్నారు.





# బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వడ్డె ఓబన్న

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం, జనవరి 11, మేజర్ న్యూస్:**

బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వడ్డె ఓబన్న అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. సామాన్యుల హక్కుల కోసం పోరాడిన వడ్డె ఓబన్న జయంతి సందర్భంగా కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన జయంతి ఉత్సవాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వడ్డె ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలనగావించి నివాళులర్పించి, అనంతరం జిల్లా కలెక్టర్ మిగతా 2లో



# పల్లెకు పోతున్న పట్నం..!

(మొదటి పేజీ తరువాయి)

వినియోగదారులు పోటీపడి మరీ కొనుగోలు చేస్తున్నారు. మరో వైపు కిరాణా, ఫ్యాన్సీ దుకాణాలు కూడా వినియోగదారులతో కిటకిటలాడుతున్నాయి. పండగలకు పిండివంటలు చేసుకునేందుకు పెద్దఎత్తున సామగ్రి కొనుగోలు చేస్తున్నారు. అలాగే మహిళలు పలు సామగ్రి కొనుగోలు చేసేందుకు ఫ్యాన్సీ దుకాణాల వద్ద క్యూ కడుతున్నారు. సామాన్య రోజుల్లోనే భగ్గుమంటున్న ధరలు సంక్రాంతి వేళ మరింత కాకపుట్టిస్తోంది. వస్త్రాలు, జ్యుయలరీ, ఫర్నీచర్, నిత్యావసర వస్తువులు ఇలా ప్రతీ వస్తువు ధరల రెట్టింపు అయింది. పలు దుకాణదారులు ఆఫర్లు ఇచ్చి నప్పటికీ, కొనుగోలు చేసేసరికి వినియోగదారులు చెల్లించేది మాత్రం తడిసిమోపెడవుతోంది. అయితే సాంప్రదాయంగా వస్తున్న సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించు కోవాలన్న ఉద్దేశ్యంతో ఖర్చుకు జంకకుండా వినియోగదారులు ఎంత ధరైనా సరే చెల్లించి వాటిని కొనుగోలు చేస్తు న్నారు. మరీ ముఖ్యంగా జీఎస్టీ, ఇతరత్ర పన్నులు వినియోగదారుల జేబులు చిల్లులు చేస్తోంది.

**ట్రాఫిక్ అవస్థలు తప్పడం లేదు..**

నగరంలో ఒక పక్క ప్రయాణీకుల రద్దీ, మరో వైపు షాపింగ్లకు వెళ్లి వచ్చేవారి హడావిడీతో నగర రహదారుల్లో తీవ్ర రద్దీ ఏర్పడింది. సాధారణ రోజుల్లోనే ట్రాఫిక్ సమస్య ఎదుర్కొంటున్న మహానగరంలో ఇప్పుడు పండగ సందర్భంగా తీవ్ర ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమౌతోంది. ఇరుకు రహదారిలోనే ప్రయాణాలు చేయాల్సి రావడం, అనే ప్రధాన రహదారులు కావడంతో ప్రయాణీకులకు ట్రాఫిక్ అవస్థలు తప్పడం లేదు. నగరంలో ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్లాలంటే గంటల వ్యవధి పడుతోంది.

# శ్రీశంబర పోలమాంబ అమ్మవారి జాతరలో..

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు చేపట్టాలి. జిల్లా ఎస్పి పార్వతీపురం మన్యం జిల్లా లోని శంబర గ్రామం లో ఉత్తరాంధ్ర ఆరాధ్య దేవత భక్తుల కోరికలు తీర్చే కల్పవల్లిగా,గిరిజన దేవతగా పేరు గాంచిన శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి జాతర పండుగ తేది 27,28,29న అంగరంగ వైబవంగా జరగబోయే సందర్భంగా పటిష్ట బందోబస్ట్ ఏర్పాట్లు నిమిత్తం పోలీస్ అధికారులతో , జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవ్ రెడ్డి,ఐపిఎస్ సమావేశం ఏర్పాటు చేశారు. పోలీసు అధికారులు నిర్వహించాల్సిన విధి నిర్వహణ,తీసుకోవాల్సిన భద్రత చర్యలపై జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేసారు.శంబర పోలమాంబ అమ్మవారి జాతర, గిరిజన జాతర పండగను తిలకించేందుకు వివిధ ప్రాంతాలు, రాష్ట్రాల నుండి ఎక్కువగా ప్రజలు, భక్తులు గ్రామానికి వచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేకంగా వారి రాకపోకలకు, భద్రతకు ఎటువంటి అవాంతరం లేకుండా చర్యలు చేపట్టాలని, ఆలయల ప్రాంగణం,క్యులైన్ లో భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి ఎంట్రీ, ఎగ్జిట్ గేట్ల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ముఖ్యంగా తోపులాటకు తావు లేకుండా ఎలాంటి ఘటనలకు ఆస్కారం లేకుండా, భక్తుల యొక్క వ్యక్తిగత భద్రతకు గట్టి భద్రతా చర్యలను చేపట్టాలన్నారు. నేరాల నియంత్రణకు ప్రత్యేక క్రైం బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు సూచనలు చేసేందుకు అన్ని ముఖ్య కూడళ్ళలో పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్స్ ను కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో

# ఘనంగా సంక్రాంతి సంబరాలు

(మొదటి పేజీ తరువాయి)

తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకట రామయ్య, తైనాల విజయ కుమార్, పార్టీ కార్యాలయం పర్యవేక్షకులు రవి రెడ్డి, రాష్ట్ర అనుబంధ విభాలు అధ్యక్షులు పేర్ల విజయ చంద్ర , జాన్ వెస్లీ, సుజాత నూక్ ఆరాజు, పార్టీ ముఖ్య నాయుకులు వుడా రవి, జహీర్ ఆహ్మద్, మొల్లి అప్ప రావు, చిన్న దాస్, నండిపల్లి కృష్ణ రాజు, ద్రోణంరాజు శ్రీ వాత్సవ్, కార్పొరేటర్లు స్వాతి దాస్, పద్మ రెడ్డి, బి.ఫై.ఎన్ కుమార్ జైన్ , రెయ్యి వెంకట రామన్, శశికళ, కో ఆప్షన్ సభ్యులు ఎం.డి షరీఫ్ పార్టీ నాయుకులు పిలా వెంకట లక్ష్మి , అల్లంపల్లి రాజ బాబు, మారుతీ ప్రసాద్ , పెంద్ర అప్పన, బోని శివ రామకృష్ణ తదితరాలు పాల్గొన్నారు.

# బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వడ్డె ఓబన్న

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ వడ్డె ఓబన్న జయంతి ప్రభుత్వం కార్యక్రమంగా గుర్తించడంపై సంతోషం వ్యక్తం చేశారు. వడ్డె ఓబన్న 11 జనవరి 1807న నంద్యాల జిల్లా. సంజమల మండలంలోని నొస్సం గ్రామంలో జన్మించారు. ఆయన వడ్డె సుబ్బన్న, సుబ్బమ్మ దంపతులకు జన్మించారు. వడ్డె ఓబన్న గ్రామ రక్షకునిగా (తలారి) పని చేసారు. అయితే, బ్రిటీష్ పాలనతో గ్రామ రక్షకుల జీతాలు రద్దు చేయబడిన తరువాత, రైతులపై అధిక పన్నులు విధించడం ప్రారంభం కావడంతో, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమం మొదలైంది. 1845 సం?లో వడ్డె ఓబన్న ఈ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఆయన సుమారు 9,000 మంది సైనికులతో బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టారని అటువంటి వారి జీవిత చరిత్ర భావితరాలవారికి మార్గదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర రావు, జిల్లా వెనుకబడిన సంక్షేమ తరగతులు అధికారిణి బి అనురాధ, కలెక్టరెట్ ఎఓ సూర్యనారాయణ, జిల్లా బిసి సంక్షేమ సంగమ్ ఉపాధ్యక్షులు గుత్తు చిన్నరావు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేపీఎల్- 5 క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించిన ఆనందపురం సిఐ. సిహెచ్.వాసు నాయుడు



ఆనందపురం, జనవరి 11, మేజర్న్యూస్: సంక్రాంతి పండుగ పురస్కరించిన ప్రతిఏటా నిర్వహించే క్రికెట్ పోటీలు ఆనందపురం మండలంలో బంటుపల్లి గ్రామపంచాయతీ లో ప్రతి సంవత్సరం సంక్రాంతికి కల్లాలు ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభిస్తారు. క్రికెట్ ప్రారంభోత్సవ పోటీల్లో పాల్గొన్న సేవా నాయుడు ముందుగా టాస్ వేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీర మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ముఖ్యమని ప్రతి ఒక్కరు క్రీడల్లో పాల్గొనాలని రంగాలతో పాటు క్రీడారంగంలో కూడా ముందుండాలని ఈ సందర్భంగా తెలిపారు.అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్స్ దుర్గా,రాణా తెలిపారు. ఈ క్రికెట్ పోటీలకు విరాళాలు అందించిన స్థానిక సర్పంచ్ కోన శ్రీను పైడిరాజు, భీమిలి నియోజకవర్గం కూటమి పార్టీనాయకులు బంటుపల్లి శ్రీనివాసరావు, బంటుపల్లి సాధు రావు ను సిఐ అభినందించారు. క్రీడాకారులు మరియు స్థానికులుపాల్గొన్నారు.

# ఆరిలోవ రామలింగేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు

**ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**



ఆరిలోవ, జనవరి 11, మేజర్న్యూస్ : తూర్పు నియోజకవర్గం 13వ వార్డు అరిలోవ ఆఖరి బస్ స్టాప్ వద్ద శ్రీ రామలింగేశ్వర ఆలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ మహోత్సవాలకు ముఖ్య అతిథిగా జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు , సౌత్ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ శ్రేణులు, ఆలయ కమిటీ సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ కు ఘన స్వాగతం పలికి సాలువతో సత్కరించారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో , సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే తో పాటు వంశీకృష్ణ యువసేన అధ్యక్షులు దూళి రఘు, జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ మెంబర్ రవితేజ, బోసు, వివిధ వార్డుల జనసేన అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం జన సైనికుని జన్మదిన వేడుకలో వంశీకృష్ణ పాల్గొని కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మండలంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభోత్సవం



మునగపాక, జనవరి 11, మేజర్న్యూస్: మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు, ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో నాగవరం, రాజుపేట,, నారాయుడుపాలెం పంచాయతీ శివారు చిన్నోడు పాలెం, టి సరస పల్లి, సిసి రోడ్లు 900 మీటర్లు 30 ఏడు లక్షలు నిధులతో, తోటాడ గవరల అనకాపల్లి, గ్రామాలలో త్రీ కిలో వాట్ సోలార్ సిస్టమను , ఉమ్మలాడలో 2.30 లక్షల రూపాయలతో మినీ గోకులం షెడ్ ను ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక సిసి రోడ్లు డ్రైనేజీలపై దృష్టి పెట్టి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలోమండల టిడిపి, జనసేన అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరుశురాం, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ ఆడారి మంజు,ఎంపీడీవో ఎం ఉషారాణి, ఈవో ఆర్ డి ఎం సోమరాజు, జేఈ ఎం. ఎన్. గులాబ్, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ మానస, ఏపీ ఎనర్జీ ఎస్ ఏవో శివ, అనకాపల్లి ఆవకాలవ చైర్మన్ జెకె నాయుడు, మండల కూటమి నాయకులు సూరిశెట్టి శివాజీ, మొల్లేటి గణేష్, అనకాపల్లి ఆవకాల సంఘం వైస్ చైర్మన్ పల్లి రాజు, జనసేన నాయకులు పాలపిని సత్యనారాయణ, ఏవి సత్యనారాయణ, మొల్లేటి ఆనంద్, పల్లి నర్సింగరావు, కాళ్ళ చంద్రమోహన్, ఎల్లపు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## డావెన్సీ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు



మునగపాక, జనవరి 11, మేజర్న్యూస్: మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో ఉన్న డావిన్సీ అంతర్జాతీయ పాఠశాల రెండవ రోజు ఉత్సవ్ 20 25 లో భాగంగా స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో డావిన్సీ అంతర్జాతీయ మేనేజింగ్ డైరెక్టర్ కర్రి సుందరయ్య,డైరెక్టర్ రమణాజీ, కర్రీ స్వామి బాబు ,ప్రిన్సిపల్ మీనా మిశ్రా,సుజాత, ఇంగ్లీష్ టీచర్ అండ్ నాగులపల్లిలో మెడిటేషన్ సెంటర్ అధినేత్రినేటి కార్యక్రమాలు స్విమ్మింగ్ జూనియర్స్ అండ్ సీనియర్స్, స్కేటింగ్, జూడో ,కరాటి అథ్లెటిక్స్ 100 మీటర్స్ ,400 మీటర్స్ రిలే బాల , బాలికలకు విభాగాలలో పెట్టడం "మంట లేని వంట"జరిగింది. తల్లిదండ్రులకు పాటల పోటీలు పెట్టి గెలిపించిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది,ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ చదువు కావాలంటే ఒక చోట , ఆటలు, పాటలు కావాలంటే మరోచోట వెతుక్కుని ఈ రోజులలో శారీరక మానసిక దృఢత్వంతో ,సాంస్కృతిక కార్యక్రమాలే కాకుండా క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి పట్టణ చదువులకు ఏమాత్రం తీసుపో ని అద్భుతంగా మన పరిసరాల్లోనే ఉండడం మనందరి అదృష్టంగా భావిస్తున్నామని ఇలాంటి ఆలోచనతో ఈ ప్రాంతానికి డావెన్సీ ఇంటర్నేషనల్ స్కూల్ స్థాపించి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకురావడం అభినందనీయమన్నారు.

12



# ప్రజారోగ్యం దృష్ట్యా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు

గుమ్మలక్ష్మీపురం, జనవరి 11, మేజర్న్యూస్: ప్రజారోగ్యం దృష్ట్యా సిబ్బంది అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు వైద్యాధికారులు, వైద్య సిబ్బందిని ఆదేశించారు.తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది హాజరు నమోదు పరిశీలించి పిహెచ్సీలో విధులు నిర్వహిస్తున్న తీరుపై ఆరా తీశారు.ఆసుపత్రికి వస్తున్న రోగుల చికిత్సా వివరాలు ఓపి,ఐపి రికార్డులు పరిశీలించారు. మందులు లభ్యత,అత్యవసర చికిత్సకు ప్రాథమికంగా అవసరమైన మందులు,వైద్య పరికరాల పనితీరు,కుక్క,పాము కాటు ఇంజక్షన్ల లభ్యత పరిశీలించారు.వార్డులో చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య స్థితి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో జ్వర నిర్ధారణ పరీక్షలు,నివేదికలపై ఆరా తీశారు. పిహెచ్సీలో సాధారణ కాన్పులు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం డాక్టర్ భాస్కరరావు పలు




ఆరోగ్య కార్యక్రమాలపై సిబ్బందితో సమీక్ష జరిపారు. రక్తహీనత నివారణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గర్భిణీ,బాలింతలు,కిశోర బాలికలు ఆరోగ్య ఆరోగ్య శ్రేయస్సుకు సమిష్టి కృషి చేయాలన్నారు.మారుమూల గిరిజన గ్రామాల్లో వైద్య సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు.క్షేత్రస్థాయిలో ఆరోగ్య సమస్యలను సత్వరమే గుర్తించాలన్నారు. అక్కడ ఫీడర్ అంబులెన్స్ ను పరిశీలించి వాటి సేవలపై అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో సిబ్బంది అన్ని వేళల్లో అందుబాటులో ఉండాలని,విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు,డిఎస్ఓ శంకర్,వైద్యాధికారులు డా. బుద్దేశ్వరరావు, డా.అభిలాష్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## పి వి టి జి గిరిజనులకు బట్టలు పంపిణీ



డుంబ్రిగుడ, జనవరి 11, మేజర్న్యూస్: అరకు సంత బయలు లోని పి వి టి జి కాలనీలో ఉంటున్న మహిళలకు, చిన్నారులకు హెచ్ ఆర్ ఎ సి ఏ రాష్ట్ర ఏజెన్సీ మహిళా విభాగ కె కృష్ణకుమారి ఆధ్వర్యంలో చీరలు, బట్టలను శనివారం పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిరుపేద గిరిజనులకు ఎంతో కొంత సేవలందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని ఆమె చెప్పారు. ఆ సంఘం ప్రతినిధి సింహాచలం, పివిటిజి మహిళలు పాల్గొన్నారు.

# డ్రోన్ల తయారీ కేంద్రం ఉత్తరాంధ్రకు ఓ మణి కిరీటం

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

<u>నెల్లిమర్ల, జనవరి 11, మేజర్న్యూస్:</u>

సెంచూరియన్ విశ్వవిద్యాలయం లో డ్రోన్ల తయారీ యూనిట్ ఏర్పాటు ఉత్తరాంధ్రకు ఓ మణికిరీటం వంటిదని కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కితాబునిచ్చారు. శనివారం ఆయన సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో సూపర్ బీ ఏరోనాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రోన్ల తయారీ యూనిట్ ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇక్కడ డ్రోన్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు వాటిపై అవగాహన కల్పించడంతోపాటు పరిశ్రమలకు, మార్కెట్ అవసరాలను తీర్చడానికి దోహదపడుతుందన్నారు. వ్యవసాయ రంగంలో పురుగుల మందు వాడకాన్ని తగ్గించాలన్నా, వ్యవసాయ సాగు ఖర్చులు తగ్గాలన్నా డ్రోన్ల వినియోగం పెరగాలన్నారు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోడీ డ్రోన్ల వాడకాన్ని పెంపొందించేందుకు పిఎల్ఐ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో డ్రోన్ల హబ్ ఏర్పాటు చేసేందుకు డ్రోన్ పాలసీని తీసుకువచ్చారని అన్నారు. రాష్ట్రంలో పలు ప్రాంతాలలో డ్రోన్ల తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి వాడకాన్ని పెంపొందించాలన్న ఆలోచనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నారన్నారు. భవిష్యత్ లో డ్రోన్లకు సంబంధించి ఉత్తరాంధ్రకు సెంచూరియన్ ప్రధాన కేంద్రంగా మారబోతొందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఎన్ఆర్ఐ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు తదితరులు సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన జైరోప్లేన్ (తక్కువ ఎత్తులో ఎగిరే విమానం), ఇ-రిక్షాల తయారీ, కుట్టు యంత్రాల యూనిట్, ఆర్గానిక్



ఫార్మింగ్, ఎఆర్వీఆర్ ల్యాబ్, 3డి ప్ఆయంటింగ్, ఇతర పరికరాలు, విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు తిలకించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో సాధించిన అభివృద్ధి గురించి విశ్వవిద్యాలయ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్.రావు వారికి వివరించారు.

**హెల్త్ కేర్ ఆన్ వీల్స్ ప్రారంభం**

ఈ సందర్భంగా సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్త్ కేర్ ఆన్ వీల్స్ వాహనాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ కేవలం బయట ఆసుపత్రులలో వివిధ వైద్య పరీక్షలకు రూ.2వేలు వసూలు చేసే పరిస్థితి ఉండగా ఈ వాహనం ద్వారా కేవలం రూ.200 పలు రకాల వైద్య పరీక్షలు చేసుకునే వీలుందన్నారు. వైద్య సేవల కోసం ఈ వాహనం అన్ని పంచాయతీలలో పర్యటించనుందని వివరించారు.

**అవగాహనా ఒప్పందం**

ముంబయికి చెందిన స్మార్ట్ విలేజి మూమెంట్ సిఇఒ వివేక్ షా సెంచూరియన్ తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ వర్మ, బెంగుళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కు చెందిన ప్రొఫెసర్ రాధాకాంత్ పాడి, వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్.రావు సతీమణి పద్మ, గ్రామ్ తరంగ్ అండ్ సూపర్ బీ ఏరోనాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ శివానంద్, యాజమాన్య ప్రతినిధి ఎస్. రవీంద్ర, పలువురు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.





# గొలుగొండ సబ్ ఇన్స్పెక్టర్ హెచ్చరిక

గొలుగొండ మేజర్ న్యూస్ : గొలుగొండ మండల వ్యాప్తంగా ఎక్కడైనా కోడిపందేలు, పేకాట ఆడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని గొలుగొండ ఎస్ఐ పి పిరామారావు హెచ్చరించారు. సంక్రాంతి పండుగ రోజులలో సాంప్రదాయ క్రీడలు పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కోడిపందేలు, పేకాట నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జూద క్రీడలు కాకుండా సాంప్రదాయ ఆటలు ఆడుకోవాలని ఎస్ఐ సూచించారు. కోడీ పందేలు, పేకాట, గుండాట ఇలా ఏ జూద వ్యసనమైనా ప్రజల జీవితాలను నాశనం చేస్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమన్నారు. కోడి పందేల జూదరులు, పేకాట నిర్వహకులపైఇప్పటికే నిఘా పెట్టినట్లు చెప్పారు. కోడి పందేలు, జూదాల వల్ల ప్రజలు సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశ పడి పందేలు కాసి డబ్బును నష్టపోతున్నారన్నారు.దీనివలన వారి కుటుంబాలలో పండగ పూట కుటుంబం ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా మండలంలో కోడి పందేలు నిర్వహించినా,పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదాలకు బానిసలై కేసుల్లో ఇరుక్కుపోయి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నట్లు చెప్పారు. యువత ఇటువంటి కేసులలో ఉంటే వారి యొక్క భవిష్యత్తు అంధకారం అవుతుందని, ఇతర దేశాలలో ఉద్యోగాల కొరకు వెళ్లే వారికి, ప్రభుత్వ ఉద్యోగాలు పొందే సమయంలో, పాస్ పోర్టు పొందే సమయాలలో ఈ కేసులు అడ్డంకిగా మారి యువత యొక్క జీవితాలు అధోగతి పాలవుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మండలంలో ఎక్కడైనా కోడిపందేలు ఆడినా, జూదం ఆడినా సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని కోరారు.



# విశాఖ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీ ఉక్కు పరిరక్షణపై

# స్పష్టమైన ప్రకటన చేయక పోవడం దుర్మార్గం







**పెద గంట్యాడ , జనవరి 11. మేజర్ న్యూస్ :** విశాఖ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీ ఉక్కు ను ప్రభుత్వ రంగం లో కొనసాగిస్తామని స్పష్టమైన ప్రకటన చేయక పోవడం దుర్మార్గమని ఏ. ఐ.టి యూ సి జాతీయ ఉపాధ్యక్షులు డి. ఆదినారాయణ విమర్శించారు . సిపిఐ గాజువాక నియోజక వర్గ సమితి ఆధ్వర్యం లో పెద గంట్యాడ కూడలిలో బారీ ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. తొలుత పెద గంట్యాడ పోతిన సన్యాసి రావు భవన్ వద్ద నుంచి పెద గంట్యాడ కూడలి వరకు సిపిఐ శ్రేణులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నిరసన ప్రదర్శన నుద్దేశించి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఈ నెల 8 న విశాఖ పర్యటన సందర్భంగా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగం లో కొనసాగిస్తామని స్పష్టమైన ప్రకటన చేయక పోవడం దుర్మార్గమని విమర్శించారు . విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ రంగం లో కొనసాగించాలని సుమారు నాలుగేళ్లుగా కార్మిక వర్గం ఆందోళన చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం లో చలనం లేకపోవడం బాధాకరమన్నారు . కేంద్ర ప్రభుత్వం , ఉక్కు యాజమాన్యం అనాలోచిత నిర్ణయాల వల్ల గత నాలుగు నెలలుగా ఉక్కు ఉద్యోగులకు జీతాలు చెల్లించడం లేదని అన్నారు. తక్షణమే ఉక్కు యాజమాన్యం ఉద్యోగులకు పెండింగ్ జీతాలను చెల్లించాలని డిమాండ్ చేసారు. సిపిఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారం లోకి వచ్చాక కార్మిక వర్గం పై దాడి పెరిగిందన్నారు .ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేయడం లో భాగమే విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ అని అన్నారు . ఇంకా ఈ నిరసన ప్రదర్శన లో సిపిఐ నాయకులు కసి రెడ్డి సత్యనారాయణ, జె. రామ కృష్ణ, జి. ఆనంద్ ,కె. అచ్యుత రావు , యెల్లెటి శ్రీనివాస్ , తాండ్ర కనక రాజు, కె. రాజ బాబు , పి.దుర్గా రావు, కె. పో త య , ప ల్లె టి పోలయ్య , ఏ. మ సే న్ రావు, మహిళా సమాఖ్య నేతలు కె. వనజాక్షి , పి.పద్మ పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందించిన సర్పంచ్

గొలుగొండ ఎ ఎల్ పురం సర్పంచేలోచలసుజాత



గొలుగొండ మేజర్ న్యూస్. సంక్రాంతి పర్వదినాను పురస్కరించుకొని గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఎఎల్ పురం గ్రామంలో పనిచేస్తున్న పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి మహిళా విభాగం అధ్యక్షురాలు సర్పంచు లోచల సుజాత అందించి తన ఉదార భావాన్ని చాటుకున్నారు శనివారం పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేసిన అనంతరం సర్పంచు లోతుల సుజాత మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు వర్ణనాతీతమని ఆమె కొనియాడారు అలాగే వారు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని వారందరూ సంతోషంగా ఉంటేనే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని దీంతో ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పంచాయతీ పారిశుధ్యకార్మికులు సర్పంచులు రోజుల సుజాతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారుపారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందించిన సర్పంచ్ గొలుగొండ రియల్ పురం సర్పంచ్లోచల సుజాత గొలుగొండ మేజర్ న్యూస్. సంక్రాంతి పర్వదినాను పురస్కరించుకొని గొలుగొండ మండలం మేజర్ పంచాయతీ ఎఎల్ పురం గ్రామంలో పనిచేస్తున్న పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి మహిళా విభాగం అధ్యక్షురాలు సర్పంచు లోచల సుజాత అందించి తన ఉదార భావాన్ని చాటుకున్నారు శనివారం పారిశుద్ధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేసిన అనంతరం సర్పంచు లోతుల సుజాత మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలు వర్ణనాతీతమని ఆమె కొనియాడారు అలాగే వారు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని వారందరూ సంతోషంగా ఉంటేనే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయని దీంతో ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పంచాయతీ పారిశుధ్యకార్మికులు సర్పంచులు రోజుల సుజాతకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా వద్దే ఓబన్ జయంతి వేడుకలు

పార్వతీపురం, జనవరి 11, మేజర్ న్యూస్ :స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్ 218వ జయంతి సందర్భంగా పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపీఎస్ వారి యొక్క ఆదేశాలపై జిల్లా పోలీసు కార్యాలయం లోశనివారం జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ డా., ఓ.దిలీప్ కిరణ్ గారు వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ వడ్డే ఓబన్న 1807 జనవరి 11 వ తేది నాడు రేనాటిప్రాంతాలలో నొస్సంగ్రామంలో వడ్డెసుబ్బన్న,సుబ్బమ్మ దంపతులకు జన్మించారన్నారు. వడ్డె ఓబన్న



గ్రామ రక్షకునిగా పనిచేశారని, రైతులపై అధిక పన్నులు విధించడం వలన బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసే పోరాటంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరులో, సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన తీరు వీరోచితమని,భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని, సమర్ధవంతంగా నడిపించి, దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీరుడు మన వడ్డే ఓబన్న గారని గుర్తుచేశారు. వడ్డె ఓబన్న పేద రైతులు గ్రామస్తులు హక్కులను కాపాడటానికి వారికి న్యాయం చేయాలని, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించేందుకు తమ ప్రాణాలను కూడా త్యాగం చేశారని గుర్తుచేశారు. ప్రతీ ఒక్కరూ తమ జీవితంతో స్వాతంత్ర సమరయోధులును ఒక ఆదర్శంగా తీసుకోవాలని, వారి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ ఆర్.ఐ నాయుడు, రాంబాబు, ఆర్.ఎస్. ఐ లు, ఎస్బీ ఎస్సై లు, ఎస్బి,డిసిఆర్బి ,ఎస్ టి ఎఫ్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బోయపాడు లోతుప్పల తొలగింపు

నక్కపల్లి, మేజర్ న్యూస్ : మండలంలోని బోయపాడు గ్రామంలో వచ్చే సముద్ర తీర్థ యాత్రలు కొరకు భక్తులు వెళ్లే మార్గం అనుకూలంగా లేదని భావించిన హెటోరో కంపెనీ యాజమాన్యం ఆధ్వర్యంలో జెసిబి జెసిబితో ఇరువైపున తుప్పలను తొలగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు టిడిపి మాజీ ఉప సర్పంచ్ సిరిపల్లి అప్పలరాజు, రాజయ్యపేట ఉప సర్పంచ్ పిక్కి కొండలరావు. బొంది దారలు. మల్లె అప్పారావు. బొంది సూర్యారావు పర్యవేక్షణలో తొలగించారు.



# జీవీఎంసీలో ఘనంగా వడ్డే ఓబన్న జన్మదినోత్సవ వేడుక



విశాఖపట్నం, జనవరి 11: మేజర్ న్యూస్ : భయం ఎరుగని వడ్డెర్లు, బోయలు మరియు చెంచులతో కూడిన సంచార తెగల సైన్యాన్ని, సమర్ధవంతంగా నడిపించి, దట్టమైన నల్లమల అడవుల్లో సైతం, కుంఫనీ సైన్యాన్ని ఊచకోత కోసి ఉరుకులు పెట్టించడంలో ముఖ్య పాత్ర పోషించిన వీరుడు వడ్డే ఓబన్న అని జీవీఎంసీ అదనపు కమిషనరు డి.వి.రమణమూర్తి పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జీవీఎంసీ అధికారులతో కలిసి వడ్డే ఓబన్న జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డే ఓబన్న జనవరి 11న రేనాటి ప్రాంతంలో జన్మించారని, ఆయన జన్మదినోత్సవాన్ని రాష్ట్ర వేడుకగా రాష్ట్రమంతా జనవరి 11న నిర్వహిస్తుందని తెలిపారు. ఓబన్న సంచార జాతి వడ్డెర కులానికి చెందిన వారని, బ్రిటీష్ ఈస్ట్ ఇండియా కంపెనీ ఆధీన సమయంలో, రేనాటి పాలేగాళ్లకు అధికారాన్ని, కుంఫనీకి ఇచ్చినందుకు పాలెగాళ్లకు ఇచ్చే భత్యం విషయంలో ప్రారంభమైన ఘర్షణలు, క్రమేపీ సాయుధ పోరాటాలుగా మారాయని తెలిపారు.నొస్సం పాలెగాడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి చేసిన సాయుధ పోరులో సైన్యాధ్యక్షుడిగా వడ్డే ఓబన్న పోషించిన వీరోచిత పాత్రను, చరిత్రలో తక్కువ చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. నరసింహా రెడ్డికి ముఖ్య అనుచరుడిగా, తన నాయకుడిని మరియు అతని కుటుంబాన్ని కూడా కాపాడటంలో ముఖ్య పాత్ర పోషించిన వడ్డే ఓబన్న వీరత్వాన్ని తక్కువచేయడాన్ని, ఈ రోజు వడ్డెర జాతి మాత్రమే కాదు, సభ్య సమాజం మొత్తం చాలా ప్రాధాన్యంగా తీసుకుందన్నారు.కనీసం ఇప్పటి నుండైనా, స్వతంత్ర వీరుడు వడ్డే ఓబన్నకు తగినంత గుర్తింపు లభిస్తే, సంచార జాతి వడ్డెర కులానికే కాదు, బడుగు బలహీన వర్గాలందరికీ సంఘంలో గౌరవం లభిస్తుందని భావించి, జనవరి 11న వడ్డే ఓబన్న జయంతిని ఘనంగా రాష్ట్ర మంతటా జరుపుకుంటున్నామన్నారు. తద్వారా ఆ జాతికి తగిన గుర్తింపు, గౌరవం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెండవ జోనల్ కమిషనర్ ఎం.వి.డి.ఫణిరామ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అప్పలనాయుడు, అసిస్టెంట్ ఇంజనీర్ ఆనంద్, పర్యవేక్షకులు రియాజ్, జీవీఎంసీ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి దక్షణ ముస్లిం నేతకు అండగా "వాసుపల్లి"

**- క్యాన్సర్ మందుల ఖర్చులకు రూ.10,000 సాయం..**

**- పేదలంటే అంత చిన్న చూపా...చంద్రబాబు**

**- ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్**

**విశాఖపట్నం, జనవరి11మేజర్ న్యూస్ :**ఎన్టీఆర్ వైద్య సేవ (ఆరోగ్యశ్రీ) నిలిచిపోయిన తరుణంలో ఓ పేద ముస్లిం కుటుంబానికి దక్షణ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వైద్య ఖర్చులకు రూ. 10,000 లు ఆర్థిక సహాయం అందజేసి ఆపద్బాంధవుడిగా నిలిచారు. శనివారం ఉదయం క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న దక్షిణ నియోజకవర్గ 36వ వార్డు గుడారి గోతుల ప్రాంతానికి చెందిన వైసిపి ముస్లిం నాయకుడు మహమ్మద్ జకీమ్ (50) పేషెంట్ ఇంటికి వెళ్లి పరామర్శించి వాసుపల్లి సొంత నిధులుతో రూ.10,000 నగదు అందజేశారు. నిత్యం ప్రజా సేవలో ఉండే వాసుపల్లి వారి ప్రాంతానికి వచ్చి సాయం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తూ వాసుపల్లికి స్థానిక ముస్లిం నాయకులు శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా దక్షిణ వైసీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే



వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ఎంతో పగడ్బందీగా పేదలకు కార్పొరేట్ వైద్యం అందించిన ఆరోగ్యశ్రీని నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో ఆరోగ్య శ్రీ నిలిపివేయడంతో పేద ప్రజలు అంటే చంద్రబాబుకి ఎంత కపట ప్రేమో తేటతెల్లమైందన్నారు. ఆరోగ్యశ్రీ లో ద్వారా ప్రైవేట్ ఆసుపత్రులకు ఉన్న మూడువేల కోట్ల బకాయిలు చెల్లించాలని వారు సమ్మె చేస్తుండటం తెలిసిందే. కానీ కేవలం 500 కోట్లు ఇస్తామని చేతులు దులుపుకోవడం చంద్రబాబు ప్రభుత్వానికి సమంజసం కాదని హెచ్చరించారు. నెట్వర్క్ ఆసుపత్రులకు మూడు వేల కోట్ల బకాయిల్లో కనీసం 1500 కోట్లు చెల్లించి ఆరోగ్యశ్రీని కొనసాగించాలన్నారు. బకాయిలు చెల్లించకపోతే జనవరి 25వ తేదీ నుండి పూర్తిగా ఆరోగ్యశ్రీలు నిలిపివేస్తామని నెట్వర్క్ ఆసుపత్రిలో హెచ్చరిస్తున్నప్పటికీ కూటమి ప్రభుత్వానికి కనీసం చలనం లేకపోవడం దుర్మార్గమన్నారు. జగన్ హయంలో ఆరోగ్యశ్రీ పథకం ఎంతో పగడ్బందీగా అమలు చేశారని గుర్తు చేశారు. అలాగే ఆరోగ్యశ్రీలో వ్యాధుల సంఖ్య గణనీయంగా పెంచి పేదలకు జగనన్న ఆరోగ్యశ్రీ నీ మరింత చేరువ చేశారని వెల్లడించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలల్లో పేదలను ఏడిపించడమే పనిగా పెట్టుకుందని, పేదల ఉసురు తగిలితే పాతాళానికి పోతారని వాసుపల్లి గణేష్ కుమార్ మండిపడ్డారు. దక్షిణ నియోజకవర్గ ప్రజలకు తన సేవా కార్యక్రమంలో భాగంగా అండగా అంటూ ఆదుకుంటానని వాసుపల్లి స్పష్టం చేశారు. కార్యక్రమంలో సౌత్ ముస్లిం సెల్ ప్రెసిడెంట్ ముజీబ్ ఖాన్, మాజీ టెంపుల్ చైర్మన్లు కొండేటి సుధాకర్, లండా రమణ,సాగర్,వార్డ్ అధ్యక్షులు ముత్తాబత్తుల రమేష్, బేశెట్టి ప్రసాద్, మహమ్మద్ షకీల్ , నాజిమ్ , లియాకట్ , అనీస్ , ఖాసీం , అలీ , అజీజ్లా, రఫీ,ఆకుల శ్యాం,గిడిజాల ఉమా మహేశ్వర రావు,పెనగంటి సూర్య, అజయ్, చేపల రాజు, చింతకాయల వాసు, గనగాల రామరాజు.

# జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం: డాక్టర్ హేమాక్షి



సీతానగరం మండలం,జనవరి11మేజర్ న్యూస్ : పుట్టినరోజు సందర్భంగా బూర్జ,ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ టి. హేమాక్షి పేదలకు,వృద్ధులకు దుప్పట్లు,పండ్లు పంపిణీ చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి బూర్జ గ్రామంలో శనివారం సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమాక్షి మాట్లాడుతూ మనం అందించే ఏచిన్న సాయమైనా ప్రయోజనం ఉంటుందని ప్రతీ సంవత్సరం పలు సందర్భాల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. మా నాన్నగారు దివంగత తెర్లి. గౌరినాయుడు (డిపిఎంఒ) మాకెంతో స్ఫూర్తిదాయకమని, మా సోదరుడు ఆరోగ్య శాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగన్ మోహనరావు సామాజిక సేవా అంశాలలో నాకెంతో ప్రేరణ అని తెలిపారు. సేవా భావంతో చేసే కార్యక్రమాలు ఎంతో సంతృప్తినిస్తాయని, అవకాశం ఉన్నంత వరకు ప్రతీ ఒక్కరూ సేవా నిరతిని కలిగి ఉండాలని హితవు పలికారు. అనంతరం అక్కడ వృద్ధులతో మాట్లాడి ఆరోగ్యానికి ఆయుర్వేద వైద్యం ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో తన భర్త డి.రాజశేఖర్(యూనియన్ బ్యాంక్ మేనేజర్) కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు తులసి దళార్చన

**విశాఖపట్నం, జనవరి11మేజర్ న్యూస్ :** శ్రీ అమ్మవారి దేవస్థానం లొ ప్రతి శనివారము నిర్వహించు తులసి దళార్చన నేడు నిర్వహించడమైనది ఈ యొక్క పూజలో దేవస్థాన సహాయ కార్యనిర్వాహనాధికారి శ్రీ కే. తిరుమలేశ్వర రావు మరియు దేవస్థాన వేదపండితులు, అర్చకులు పాల్గొన్నారు.



# రైతులు గోకులాలు నిర్మించుకోవాలి

**మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు**

**రావుపల్లిలో సర్పంచ్ మహేష్ తో కలిసి గోకులం ప్రారంభించిన ఎంపీపీ రామారావు**

**పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు బోను శివ,టిడిపి నాయకులు సింహా చలం**



గరుగుబిల్లి, జనవరి 11, మేజర్ న్యూస్: ప్రభుత్వం మంజూరు చేస్తున్న గోకులాలను రైతులు నిర్మించుకోవాలని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) తో కలిసి శనివారం నూతనంగా నిర్మాణం చేపట్టిన గోకు లంను ప్రారంభించారు. ఈసందర్భం గా జరిగిన సమావేశంలో ఎంపీపీ రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేస్తున్న గోకులాలను అధిక సంఖ్యలో రైతులు నిర్మించు కోవాలని పేర్కొన్నారు. గోకులాలు నిర్మించుకున్న రైతులకు ఉపాధి హామీ పథకం అధికారులు త్వరిత గతిన బిల్లులు చెల్లించాలని కోరారు. రావుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు మాట్లా డుతూ పశువులు పెంపకం చేపడు తున్న రైతులు గోకులాలను నిర్మించు కోవాలన్నారు. గోకులం నిర్మాణంకు ప్రభుత్వం రైతు వాటాతో కలిపి దాదాపు లక్షా 90 వేల రూపాయలు మంజూరు చేయడం జరుగుతుంద న్నారు. ఈకార్యక్రమంలో రావుపల్లి గ్రామ జనసేన పార్టీ నాయకులు బోను శివ, తెలుగుదేశం పార్టీ నాయ కులు నగిరెడ్డి సింహాచలం, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయ కులు మర్రాపు శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వడ్డె ఓబన్న జయంతి



పార్వతీపురం, జనవరి 11, మేజర్ న్యూస్ :స్వాతంత్ర సమరయోధుడు వడ్డె ఓబన్న జయంతి కలెక్టర్ కార్యాలయంలో శనివారం ఘనంగా జరిగింది. కలెక్టరు కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా చిత్రపటానికి పూలమాలను వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డె ఓబన్న 1870 జనవరి 11 వ తేది న నంద్యాల జిల్లా సంజమల మండలంలోని నొస్సం గ్రామంలో వడ్డె సుబ్బన్న, సుబ్బమ్మ దంపతులకు జన్మించారన్నారు. వడ్డె ఓబన్న గ్రామ రక్షకునిగా పనిచేశారని, రైతులపై అధిక పన్నులు విధించడం వలన బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజల కోసం చేసే పోరాటంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. వడ్డె ఓబన్న పేద రైతులు గ్రామస్తులు హక్కులను కాపాడటానికి వారికి న్యాయం చేయాలని, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించేందుకు తమ ప్రాణాలను కూడా త్యాగం చేశారని గుర్తుచేశారు. తమ జీవితంతో స్వాతంత్ర సమరయోధులు ఒక ఆదర్శంగా తీసుకోవాలని, వారి జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. క్లిష్ట పరిస్థితులలో కూడా ఆత్మవిశ్వాసంతో ముందుసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, కె.అర్.సి ప్రత్యేక ఉపకలెక్టర్ పి.ధర్మచందర్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎస్.కృష్ణ, ఎఫ్ సెక్షన్ పర్యవేక్షకులు జి. శ్రీరామ్ మూర్తి, వడ్డే కుల అధ్యక్షులు కె.శంకర రావు ఇతరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఆకట్టుకున్న రంగవల్లులు



పార్వతీపురం, జనవరి 11, మేజర్ న్యూస్ : సంక్రాంతి సంబరాలు వేడుకలలో భాగంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన ముగ్గుల పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. మహిళలు, చిన్నారులు ముగ్గుల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కలెక్టర్ కార్యాలయ ముఖద్వారం నుంచి ప్రధాన రహదారి గేటు వరకు దారిపొడుగునా వేసిన రంగవల్లులను జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తిలకించారు. సాంస్కృతీ, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా మహిళలను, విద్యార్థినుల వినూత్నంగా తీర్చిదిద్దిన ముగ్గుల ప్రతిభ ఆలోచింపజేశాయని వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రతిష్ఠను పెంపొందించేలా రెండు రోజుల పాటు సంక్రాంతి సంబరాల వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు, రైతులు ధన, ధాన్యాలతో సుభీక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. ఎన్.గౌరమ్మ, జి.శ్రావణి బృంద సభ్యులు, కె .పవిత్ర లు ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారు. న్యాయ నిర్ణేత గా పార్వతీపురం మండల విద్యా శాఖ అధికారి వై.విమల కుమారి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమ లత, ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారి కనకదుర్గా, సి డి పి వో లు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధి కోసమే పల్లె పండగ

**ఎమ్మెల్యే విజయ్ చంద్ర**

సీతానగరం పార్వతీపురం జనవరి 11 మేజర్ న్యూస్: పల్లెలనుల్లెలను అన్ని విధాల అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పల్లె పండగ కార్యక్రమాన్ని అమలు చేసిందిని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు.



శనివారం పార్వతీపురం మండలం ఎం ఆర్ నగరం, సితానగరం మండలం చిన్నరాయుడుపేట లో పల్లె పండుగలో భాగంగా మినీ గోకులాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధి చెందిన నాడే అసలైన అభివృద్ధిని అందుకోసం ప్రభుత్వం గోకులాలు పేరుతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందిన్నారు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఆశయం నెరవేర్చేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. గత ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి మొండి చేయి చూపించిందిని ఎమ్మెల్యే ఆన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాల వారి అభివృద్ధి కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుంది. ఎమ్మెల్యే వివరించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రౌతు వేణుగోపాల్ నాయుడు పెంట సత్యం అన్నమ నాయుడు, గొట్టాపు అప్పలనాయుడు జనసేన, బిజెపి నాయకులు, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధి కోసమే పల్లె పండగ

**నియోజకవర్గం ఎమ్మెల్యే విజయ్ చంద్ర**



పార్వతీపురం, జనవరి 11, మేజర్ న్యూస్ : పల్లెలను అన్ని విధాల అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పల్లె పండగ కార్యక్రమాన్ని అమలు చేసిందిని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. శనివారం పార్వతీపురం మండలం ఎం ఆర్ నగరం, సితానగరం మండలం చిన్నరాయుడుపేట లో పల్లె పండుగలో భాగంగా మినీ గోకులాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధి చెందిన నాడే అసలైన అభివృద్ధిని అందుకోసం ప్రభుత్వం గోకులాలు పేరుతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందిన్నారు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఆశయం నెరవేర్చేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. గత ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి మొండి చేయి చూపించిందిని ఎమ్మెల్యే ఆన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాల వారి అభివృద్ధి కోసం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుంది. ఎమ్మెల్యే వివరించారు ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అన్నదాత ఆనందంగా ఉండాలి

## పాడి సంపద పెరగాలి : ఎమ్మెల్యే



పార్వతిపురం రూరల్ జనవరి 11 ( మేజర్ న్యూస్): వ్యవసాయ రంగాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న అన్నదాత ఆనందంగా ఉన్నప్పుడే రాష్ట్రం, దేశం మరింత సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. వ్యవసాయ రంగానికి ఎంతో కీలకమైన పాడి, పశు సంపద మరింత పెరగాలని ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం గోకులాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకుని పశు సంపదను మరింత పెంపొందించుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా నిర్మించిన గోకులాలను శనివారం ప్రారంభించారు. మండలంలోని ఎమ్మార్ నగరం గ్రామంలో గోకులాల ప్రారంభోత్సవం కన్నుల పండుగగా సంక్రాంతి సౌభాగ జరిగింది. ఆవులను ఎద్దులను ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహిస్తూ హారతులు ఇచ్చే ఎమ్మెల్యే చేతుల మీదుగా దానాలు తినిపించి నూతనంగా నిర్మించిన గోకులాల్లోకి పశువులను తీసుకెళ్లడం అందర్నీ ఆశ్చర్యం గురి చేసింది .గతంలో పశువులు దుర్వాసన మధ్య గడ్డిపాకల్లో సాలల్లో ఉండేవని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక వాటి అభివృద్ధి కోసం ప్రత్యేకంగా గోకులాల నిర్మాణానికి పునాది వేయడం వర్షించదగ్గ విషయమని సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీను కూటమి ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని, రాష్ట్రము యొక్క ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకపోవడంతో పథకాల అమలుకు జాప్యం జరుగుతుంది తప్ప ఇందులో ఏ ఒక్క ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రూపేష్ తో పాటు ఏపీ ఓ కృష్ణారావు ,వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సర్పంచు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

# నేడు తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సర్వసభ్య సమావేశం

**టిటిడిఎస్ టి ప్రధాన కార్యదర్శి డాక్టర్ డొల్లు పారినాయుడు వెల్లడి**

**సర్వసభ్య సమావేశానికి ట్రస్టు సభ్యులు హాజరు కావాలి**

**నేటి వరకు జరిగిన అభివృద్ధి పనులపై సమీక్ష...డాక్టర్ పారినాయుడు**

గరుగుబిల్లి, జనవరి11,మేజర్ న్యూస్: తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్టు( టిటిడిఎస్ టి) సర్వసభ్య సమావేశం ఆదివారం తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్య దర్శి డాక్టర్ డొల్లు పారినాయుడు వెల్లడించారు. మండల పరిధిలోని తోటపల్లిలో శనివారం స్థానిక విలే కరులతో మాట్లాడారు. తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ ను ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ట్రస్ట్ సభ్య లందరితో సర్వసభ్య సమావే శమును నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.



ఈసమావేశంలో గత సమావేశంలో అంశాలపై సమీక్ష చేయడం జరుగు తుందన్నారు. అదేవిధంగా తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో నేటి వరకు జరిగిన అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించడం తోపాటు, జమ ఖర్చులు, మాస్టర్ ప్లాన్, ఆవిష్కరణ జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో భాగంగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ, ఆధ్యాత్మిక గ్రంథాలయ ప్రారంభోత్సవ కార్యక్రమ ము జరుగుతుందని డాక్టర్ పారి నాయుడు వెల్లడించారు. షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించనున్నామని వెల్లడించారు. ముఖ్యంగా సర్వసభ్య సమావేశంలో భవిష్యత్తులో చేపట్ట బోయే కార్యక్రమాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈమేర కు టి టి డి ఎస్ టి సభ్యులు సర్వ సభ్య సమావేశంకు విధిగా హాజరు కావాలని డాక్టర్ పారినాయుడు కోరారు.


# నేడు తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సర్వసభ్య సమావేశం

**టిటిడిఎస్ టి ప్రధాన కార్యదర్శి డాక్టర్ డొల్లు పారినాయుడు వెల్లడి**

**సర్వసభ్య సమావేశానికి ట్రస్టు సభ్యులు హాజరు కావాలి**

**నేటి వరకు జరిగిన అభివృద్ధి పనులపై సమీక్ష...డాక్టర్ పారినాయుడు**

గరుగుబిల్లి, జనవరి11,మేజర్ న్యూస్: తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్టు( టిటిడిఎస్ టి) సర్వసభ్య సమావేశం ఆదివారం తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్య దర్శి డాక్టర్ డొల్లు పారినాయుడు వెల్లడించారు. మండల పరిధిలోని తోటపల్లిలో శనివారం స్థానిక విలే కరులతో మాట్లాడారు. తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ ను ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో ట్రస్ట్ సభ్య లందరితో సర్వసభ్య సమావేశము ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈసమావేశంలో గత సమావేశంలో అంశాలపై సమీక్ష చేయడం జరుగు తుందన్నారు. అదేవిధంగా తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో నేటి వరకు జరిగిన అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించడం తోపాటు, జమ ఖర్చులు, మాస్టర్ ప్లాన్, ఆవిష్కరణ జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో భాగంగా నూతన క్యాలెండర్ ఆవిష్కరణ, ఆధ్యాత్మిక గ్రంథాలయ ప్రారంభోత్సవ కార్యక్రమ ము జరుగుతుందని డాక్టర్ పారి నాయుడు వెల్లడించారు. షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించనున్నామని వెల్లడించారు. ముఖ్యంగా సర్వసభ్య సమావేశంలో భవిష్యత్తులో చేపట్ట బోయే కార్యక్రమాలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు. ఈమేర కు టి టి డి ఎస్ టి సభ్యులు సర్వ సభ్య సమావేశంకు విధిగా హాజరు కావాలని డాక్టర్ పారినాయుడు కోరారు.





# గ్రామాల్లో గంగిరెడ్ల సందడి

## పలుగ్రామాల్లో గంగిరెడ్లకు పూజలు



గరుగుబిల్లి, జనవరి11, మేజర్ న్యూస్: సంక్రాంతి పండుగ నేప థ్యంలో గ్రామాల్లోగంగిరెడ్ల సందడి నెలకొంది. ఈమేరకు పలు ప్రాంతాల నుంచి వచ్చిన పలు కుటుంబాల వారు గంగిరెడ్లను ముస్తాబుచేసి ఇంటింటికి తీసుకు వెళతారు. ఇంటి ముందుకు వచ్చిన గంగిరెడ్లకు పూజలు చేస్తూ, కానుకలను సమర్పిస్తున్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గంగిరెడ్లతో సంద డినెలకొంది. గంగిరెడ్లను ఇంటింటికి తిప్పుతూ పలు కుటుంబాలువారు జీవనం సాగిస్తున్నారు. మండల పరిధిలోని ఉల్లిభద్ర, గరుగుబిల్లి, పెద్దూరు, ఉద్దవోలు, కొంకడివరం, గొట్టివలస, తులసిరామినాయుడు వలస, తోటపల్లి, బురదవెంకటా పురం తదితర గ్రామాల్లో గంగిరెద్దు లను ఇంటింటికీ తిప్పుతూ కానుకలు స్వీకరించారు.

# కోడిపందేలు, పేకాట ఆడితే చట్టపరంగా

## కఠిన చర్యలు :ఎస్సై ఎం రాజేష్

సీతానగరం జనవరి 11 మేజర్ న్యూస్:మండల వ్యాప్తంగా ఎక్కడైనా తప్పవని ఎస్సై ఎం రాజేష్. హెచ్చరించారు. సంక్రాంతి పండుగ రోజులలో సాంప్రదాయ క్రీడలు పేరుతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. కోడిపందేలు, పేకాట నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జూద క్రీడలు కాకుండా సాంప్రదాయ ఆటలు ఆడుకోవాలని ఎస్ఐ సూచించారు. కోడీ పందేలు, పేకాట, గుండాట ఇలా ఏ జూద వ్యసనమైనా ప్రజల జీవితాలను నాశనం చేస్తుందన్నారు. అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమన్నారు. కోడి పందేల జూదరులు, పేకాట నిర్వహకులపైఇప్పటికే నిఘా పెట్టినట్లు. కోడి పందేలు, జూదాల వల్ల ప్రజలు సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశ పడి పందేలు కాసి డబ్బును నష్టపోతున్నారన్నారు. దీనివలన వారి కుటుంబాలలో పండగ పూట కుటుంబం ఇబ్బంది పడే అవకాశం ఉందన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా మండలంలో కోడి పందేలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదాలకు



బానిసలై కేసుల్లో ఇరుక్కుపోయి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నట్లు చెప్పారు. యువత ఇటువంటి కేసులలో ఉంటే వారి యొక్క భవిష్యత్తు అంధకారం అవుతుందని, ఇతర దేశాలలో ఉద్యోగాల కొరకు వెళ్లే వారికి, ప్రభుత్వ ఉద్యోగాలు పొందే సమయంలో, పాస్ పోర్టు పొందే సమయాలలో ఈ కేసులు అడ్డంకిగా మారి యువత యొక్క జీవితాలు అధోగతి పాలవుతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. మండలంలో ఎక్కడైనా కోడిపందేలు ఆడినా, జూదం ఆడినా 09121109457, నంబర్ కు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

# జనసేన నేత పీతల మూర్తి యాదవ్ కామెంట్స్




విశాఖ, జనవరి11, మేజర్ న్యూస్: తిరుపతి ఘటన దురదృష్టకరం మృతులు ఎక్కువ మంది ఉమ్మడి విశాఖ వారు కావడం ఇంకా భాద కరం...సంఘటన జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించింది... గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించింది...మృతులు కుటుంబాలను అదుకోవడానికి టిటిడి తో కలిసి నిర్ణయం తీసుకుంది...మళ్ళీ అటు వంటి ఘటన జరగకుండా అనేక సంస్కరణలు తీసుకురావాలి...కానీ ఇలాంటి విషయాన్ని కూడా రాజకీయం చేయడం దారుణం...సి ఏం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ సంఘటన ప్రాంతానికి వెళ్లి అక్కడ బాధిత కుటుంబాలకు భక్తులకు భరోసానిచ్చేలా నిలబడ్డారు...ఆ విషయాన్ని కూడా రాజకీయ కోణం లో ఉత్తరాంధ్ర లో వైసిపి నేతలు చూడటం అత్యంత హేయమైన చర్య...ఈ ఘటన పై న్యాయ విచారణ జరుగుతోంది...విచారణ జరుగుతున్న సమయంలో కూడా సమనమయం పాటించడం మానేసి...వైసిపి నేతలు అంతా మళ్ళీ మైక్ లకు పని చెప్పడం వారి రాజకీయ దిగజారుడుకు నిదర్శనం...అందుకే ఈ ఘటన మీద అనేక అనుమానాలు వస్తున్నాయి...క్రౌడ్ మేనేజ్మెంట్ లో నెంబర్ వన్ టిటిడి లో ఈ ఘటన జరగడం అది కూడా కొండ కింద ఒకె సమయంలో మూడు చోట్ల తొక్కిసలాట అంటే కుట్ర కోణం కనిపిస్తోంది...ప్రధాని మోదీ వచ్చిన రోజు విశాఖ సభ విజయ వంతమైన రోజు...కొద్ది గంటల్లో ఈ ఘటన జరిగింది అంటే ఏదో కుట్ర జరిగిందనే అనుమానం వస్తోంది...తిరుపతి లో నెయ్యి కల్తీ చేసిన వ్యక్తులు...తిరుపతి లో అన్యమత ప్రచారం చేయించిన ఘనులు ఈ రోజు దెయ్యాలు వేదాలు వల్లించినట్టి మాట్లాడుతున్నారు...వైసిపి హయంలో వై వి సుబ్బారెడ్డి,రోజా,పెద్దిరెడ్డి,కరుణాకర్ రెడ్డి,చెవి రెడ్డి టికెట్లుమ్ముకునే సైడ్ బిజినెస్ చేశారు...అసలు తిరుపతి లో ఘోరాలు చేసిందే వైసిపి పార్టీ...పవిత్ర తిరుపతి లడ్డు ను అపవిత్రం చేశారు...ఆ ఘనత కూడా వైసిపి పాలకులదే..ఈ వైసిపి నేతలు ఒక్కటి గుర్తు పెట్టుకోవాలి మండే సూర్యుడు...పవన్ కళ్యాణ్...ఒకలాంటి వారే ముట్టుకుంటే మసి అవ్వడం ఖాయం...మామూలు సమయంలో అసెంబ్లీ కి రాని మహా నటుడు...ఈలాంటి ఘటనలు ఐతే వచ్చేశారు...ఎలా సాధ్యం అవుతుంది... రాష్ట్రం లో ఏ మూల ఏం జరిగినా దాని వెనుక వైసిపి మూలాలు ఉన్నట్టు కనిపిస్తోంది...అందుకే ప్రభుత్వాన్ని కోరుతున్నాం తిరుపతి విషయంలో లోతైన దర్యాప్తు అవసరం...రాష్ట్రంలో విధ్వంసానికి పథకాలు బెంగుళూరు ప్యాలెస్ లో రచిస్తున్నారు...అప్పుడే వైసిపి ఆస్కార్ నటులు ప్రెస్ మీట్ లు పెట్టీ విజృభిస్తునారు...రామతీర్థం లో రాముడు తల తెగి నరికిన సంఘటన...శక్తివంతమైన అంతర్వేది పుణ్యక్షేత్రంలో స్వామి వారి దివ్య రథాన్ని తాగులబడిన సంఘటన...ఉభయగోదావరి జిల్లాలో ఆంజనేయ స్వామి విగ్రహానికి జరిగిన అవమానం...రాష్ట్రంలో ఆలయాలన్నీ దూపదీప నైవేద్యం లేకుండా నిలిచిపోయినటువంటి వైనం వైసిపి హయాంలోనే జరిగింది.

# సంక్రాంతి వేళ తస్మాత్ జాగ్రత్త

## పట్టణ సీఐ మురళీధర్



పార్వతిపురం రూరల్ జనవరి11 (మేజర్ న్యూస్): సంక్రాంతి రోజుల్లో ప్రయాణ వేళల్లో తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ముఖ్యంగా రద్దీ ఉండే ప్రాంతాల్లో విలువైన వస్తువులను ఉంచకూడదని అలాగే బస్సులు రైల్లో ప్రయాణించేటప్పుడు లగేజ్లను భద్రంగా ఉంచాలని పట్టణ సీఎం మురళీధర్ అన్నారు. మరి ముఖ్యంగా ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా ఇంట్లో తాళం వేసుకొని సమీప పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని సూచించారు. చంటి పిల్లలు వృద్ధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రయాణవేల్లో అలంకరణలను అధికంగా ఉపయోగించకూడదని అన్నారు. అలాగే పండుగ ఆనందంలో మైనర్ పిల్లలతో ద్విచక్ర వాహనాలను కారులను నడపడం చట్టరికే నేరమవుతుందని మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు పట్టణ ప్రజలందరూ సంక్రాంతి శు భాకాంక్షలు తెలుగు చేస్తూ అందరూ ఆనందంగా పండుగ జరుపుకోవాలని పండుగ విషాదఛాయలు ఉండకూడదని కోరారు.

# పాడి రైతులు మినీ గోకులాలను సద్వినియోగం చేసుకోవాలి

## పలు మినీ గోకులాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జగదీశ్వరి





గుమ్మలక్ష్మీపురం, జనవరి 11,(మేజర్ న్యూస్): పాడి రైతులకు ఎన్నో రకాలుగా ఉపయోగపడే పశుసంపదను సంరక్షించే విధంగా కూటమి ప్రభుత్వం గోశాలలను నిర్మిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కోరారు. శనివారం మండలం లోని గుమ్మలక్ష్మీపురం, ఎల్విన్ పేట, దుమ్మంగి పంచాయితీ పరిధిలో గుమ్మలక్ష్మీపురం ,కలిగొట్టు,గుణద గ్రామాల్లో ఎన్ ఆర్ జి ఎస్ నిధులు తో నిర్మించిన గోశాలలను శనివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తరతరాలు నుంచి మనిషి జీవనానికి మనుగడగా ఉన్న పశుసంపదను ప్రభుత్వం కాపాడేందుకు చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ మేరకు పాడి రైతులు వాటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం అవ్వాలని అన్నారు. అనంతరం ఆమెగుణద గ్రామంలో కొత్తగా నిర్మించిన సి.సి రహదారిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాడి సుదర్శనరావు, ఎంపిడిఒ ఎస్.సల్మాన్ రాజు, జనసేన సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్ ఎన్.శేఖర్, సర్పంచ్ క్రాంతి కుమార్ , ఎన్.ఆర్.జి.ఎస్ ఎపిఒ బాబురావు, పంచాయతీరాజ్ ఏ.ఈ, మురళీధర్ రావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండంగి భూషణ్ రావు, సుధా, రామకృష్ణ, మన్మధ, రాజేష్, లోవరాజు, ఎన్ ఆర్ జి ఎస్, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు , గ్రామస్థులు పాల్గొన్నారు.

# తెలుగు కీర్తి జాతీయ పురస్కారానికి దేవానంద్ ఎంపిక



గుమ్మలక్ష్మీపురం , జనవరి 11, (మేజర్ న్యూస్) :గుమ్మలక్ష్మి పురం గ్రామానికి చెందిన పాలక దేవానంద్ మాస్టర్ మరో అరుదైన ఘనత దక్కించు కున్నారు. ప్రపంచం లోనే అతి పెద్ద ఐ. ఎస్. ఓ.గుర్తింపు పొందిన సాహిత్య సంస్థ శ్రీ శ్రీ కళా వేదిక, వరల్డ్ రైటర్స్ ఫోరం,వరల్డ్ పోయెట్రీ ఆకాడమి,మరియు తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమి బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారి ఆధ్వర్యంలో తెలుగుభాష,సంస్కృతి,తెలుగు సాహిత్యం, కళా రంగం లో దేవానంద్ మాస్టర్ చేస్తున్న సేవలను గుర్తించిఈ పురస్కారానికి ఎంపిక చేయడం జరిగింది. ఈ పురస్కరాన్ని ఈ నెల జనవరి 21న శ్రీ కౌత పూర్ణానంద్ విలాస్ కళా వేదిక విజయవాడ నందు శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ మరియు సీఈవో అయిన కత్తి మండ ప్రతాప్,మరియు ప్రముఖుల చేతుల మీదుగా అందుకోనున్నారు. ఈ పురస్కారం రావడం పట్ల కవి, రచయిత,గాయకుడు,ప్రసంగికుడు,అయిన దేవానంద్ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ పురస్కారానికి ఎంపిక చేసిన శ్రీ శ్రీ కళా వేదిక జాతీయ కన్వీనర్ శ్రీ కొల్లి రామావతికి, ఈశ్వరీ భూషణంకి,పార్థసారథికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు. దేవానంద్ కు ఈ పురస్కారం రావడం పట్ల గ్రామ ప్రజలు ,మిత్రులు, బంధువులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# రంగురాళ్ల క్వారీలపై నిరంతరం పర్యవేక్షణ

## వివిధ గ్రామాల్లో ప్రజలకు అవగాహన సదస్సులు

## నర్సీపట్నం అటవీ శాఖ రేంజ్ అధికారి లక్ష్మ నర్స్

గొలుగొండ మేజర్ న్యూస్. గొలుగొండ మండలంలో ఆరిలోవ, కరక సాలికమల్లవరం అటవీ ప్రాంతాల్లో ఉన్న విలువైన రంగురాళ్ల క్వారీలపై నిరంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని నర్సీపట్నం



అటవీధికారి లక్ష్మీ నర్స్ తెలిపారు. శనివారం అటవీశాఖ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో తమ సిబ్బందితో అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి లక్ష్మీనరస్ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ గ్రామాల్లో రంగురాళ్ల తవ్వకాలకు పాల్పడినట్లయితే అటువంటి వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కరక ఎల్లవరం సాలికమల్లవరం గ్రామాల్లో గతంలో రంగు రాళ్ల తవ్వకాలకు పాల్పడిన వ్యక్తులపై నిగా పెట్టి వారి కదలికలపై నిరంతరం సమాచారం సేకరిస్తున్నామని తెలిపారు. ఎవరైనా అక్రమంగా రంగురాళ్లు తవ్వకాలకు పాల్పడినట్లైతే సంబంధిత అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని అలా సమాచారం అందించిన వ్యక్తుల వివరాలను గోపిక ఉంచడం జరుగుతుందని ఈ సందర్భంగా రేంజ్ అధికారి లక్ష్మీ నర్స్ తెలిపారు.

# కుక్కలు బాబోయ్ కుక్కలు

## భయంతో బయటకి రాలేకపోతున్న ప్రజలు, చిన్నారులు



గుమ్మలక్ష్మీపురం, జనవరి 11, (మేజర్ న్యూస్). గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో కుక్కలతో విసిగి వేసారుతున్న ప్రజలు చిన్నారులు. మండల కేంద్రంలో ప్రజలు శాతం కన్నా కుక్కల శాతమే అధికంగా కనిపిస్తుంది. మండల కేంద్రంలో ఎక్కడ చూసినా కుక్కలు సంతానమే ఎక్కువగా కనిపిస్తుంది. దీంతో ప్రజలు కుక్కల నుండే రక్షణ పొందెందుకు చేత విధాల ప్రయత్నాలు చేస్తున్నారు. ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న ప్రయాణికులకు వెంటాడుతూ కొంతమందికి కరుస్తూ భయకంపితులను చేస్తున్నాయి. మరి కొంతమందికి బయటకు వచ్చేందుకు భయపడుతూ ఇళ్లల్లోనే గడపడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఏ క్షణానికి ఎవరిపై దాడి చేస్తాయోనని ఆందోళనలో ప్రజలు ఉంటున్నారు. ఈ కుక్కలతో ఇటీవల పలువురు గాయాల పాలైన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. అయితే ఈ కుక్కల బారి నుండి రక్షణ పొందేందుకు ప్రజలు సతవిధాల ఆలోచనలు చేస్తూ ఎవరికీ తెలియపరచాలో అని ఆలోచిస్తున్నారు. సంబంధిత శాఖ సిబ్బంది ఈ కుక్కలపై ఒకసారి ఆలోచించి వీధుల్లో రోడ్ల పైన తిరగకుండా ప్రణాళికలు చేస్తారని ప్రజలు అనుకుంటున్నారు.

# గర్భిణీలకు అందుతున్న వైద్య సేవలపై క్షేత్రస్థాయి పరిశీలన

## మన్యం జిల్లా ప్రోగ్రాఅధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు

## వైద్య సేవలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్న డాక్టర్ జగన్మోహన రావు

## గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు అందజేత

గరుగుబిల్లి, జనవరి11,మేజర్ న్యూస్: గర్భిణీలు మరియు, శిశు ఆరోగ్య రీత్యా అందుతున్న వైద్య సేవలపై క్షేత్రస్థాయి పరిశీలన చేయ డం జరుగుతోందని పార్వతీపురం మన్యం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి జగన్మోహనరావు వెల్లడించారు. మండల పరిధిలోని ఎస్.ఆర్ పేట గ్రామాన్ని శనివారం డాక్టర్ జగన్మోహ నరావు సందర్శించారు. ఈసందర్భగా ఆరోగ్య సర్వేలు ఏమేరకు జరుగుతున్నాయి అని సిబ్బందిని ఆరా తీసి అందుతున్న వైద్య



సేవల పై గ్రామస్తులను అడిగి తెలుసుకు న్నారు. వైద్య సిబ్బందితో కలిసి గర్భిణీ, శిశు గృహ సందర్శనలు చేసి వారి ఆరోగ్య పరిశీలన చేశారు. మాతా,శిశు సంరక్షణ కార్డులో ఆరో గ్య పరీక్షల నివేదికలు పరిశీలించా రు. వివరాలు పూర్తి స్థాయిలో నమోదు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఐరన్, కాల్షియం మాత్రలు వేస్తున్న తీరు, అంగన్వాడీ సిబ్బంది అందజేస్తున్న పోషకాహారం సద్వినియోగం పై (టిహెచ్ఆర్) గర్భిణీలకు అడిగి తెలుసుకున్నారు. కిల్కారీ ఫోన్ కాల్స్ వింటున్నారా అని గర్భిణీ లను అడిగి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచనలు చేసి వారి కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పిం చారు. చిన్నారులకు సకాలంలో టీకాలు వేస్తున్నారా అని గడువు తేదీలను పరిశీలించారు. వారానికి రెండు సార్లు పిల్లలకు ఐరన్ సిరప్ లు వేస్తున్నారా అని అడిగి తెలుసు కున్నారు. అనంతరం డాక్టర్ జగన్మో హనరావు అక్కడ గ్రామీణ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు.వైద్య పరికరాల పని తీరు, మందులు లభ్యత పరిశీలిం చారు.దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలన్నారు.ఈకార్యక్రమం లో సూపర్వైజర్ జయగౌడ్, వైద్య సిబ్బంది రమనమ్మ, ఇంద్రాణి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి అందరి కళ్ళల్లో సంతోషం నింపాలి: ఎమ్మెల్యే

పార్వతిపురం రూరల్ జనవరి 11 ( మేజర్ న్యూస్): సంక్రాంతి పండుగ అన్ని శాఖల ఉద్యోగుల కళ్ళల్లో ఆనందం నింపాలని, రాష్ట్రంలో పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వానికి వారి సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర కోరారు.సంతోషం చూడాలనిదే లక్ష్యమని మున్సిపల్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికు సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ చీరలు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు.కార్మికులు ఉద్యోగులు సంక్షేమం కోసం ప్రభుత్వ ప్రత్యేకత ఉందిని, ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఉద్యోగులు సిబ్బంది కార్మికులు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ గౌరీశ్వరి, టిడిపినాయకులు బార్నాల సీతారాం, గుండ్రెడ్డి రవి, కోలామధు, డాక్టర్ భానుప్రసాద్ సిరిపురపుబాష, గణేష్ పాల్గొన్నారు.



# దొండపూడి లో కోడిపందాలు ఆడుతున్న 9 మంది అరెస్ట్

రావికమతం జనవరి 11 మేజర్ న్యూస్ : మండలంలో దొండపూడి శివారు ప్రాంతాలలో కోడి పందాలు ఆడుతున్న 9 మందిని అరెస్ట్ చేశామని కొత్తకోట ఎస్సై ఎం శ్రీనివాస్ తెలిపారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా నిషేధించిన కోడిపందాలు, పేకాట, గుల్ల ఆటలు నిర్వహణపై నిఘా ముమ్మరం చేసామన్నారు. దీనిలో భాగంగా దొండపూడిలో



కోడిపందాలు ఆడుతున్నారన్న సమాచారం మేరకు శనివారం తమ సిబ్బందితో కోడిపందాల శిబిరం పై దాడి చేశామన్నారు. ఈ దాడిలో 9 మంది పందెం రాయుళ్లు పట్టుబడ్డరని చెప్పారు . అలాగే 4 కోడిపుంజులు,810 రూపాయల నగదు, 8 ద్విచక్ర వాహనాలు కూడ స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు.

# గోకులాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

గరుగుబిల్లి, జనవరి11, మేజర్ న్యూస్: ప్రభుత్వం మంజూరు చేసిన గోకులాలను పాడి రైతులు సద్విని యోగం చేసుకోవాలని అరకు పార్ల మెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు, నాగూరు ఎంపీ టీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్యానా రాయణ (సత్తిబాబు) అన్నారు. మండల పరిధిలోని చిలకాము గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధు లతో నిర్మాణం చేపట్టిన గోకులాలను శనివారం ప్రారంభించారు. ఈసంద ర్భంగా జరిగిన సమావేశంలో ఎంపి టిసి సభ్యులు సత్తిబాబు మాట్లాడు తూ వ్యవసాయ రంగానికి ఎంతో కీలకమైన పాడి మరియు పశుసం పద మరింత పెరగాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గోకులాల నిర్మాణం కు శ్రీకారం చుట్టడం జరిగిందని పేర్కొ న్నారు. అన్నదాతలు ఆనందంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వం ధ్యేయమని వెల్లడించారు. పాడి రైతులు ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ద్వారపురెడ్డి గంగమ్మ మాట్లాడుతూ పాడి రైతులకు గోకు లాలు మంజూరు చేయడం ఎంతో ఉపయోగమని తెలిపారు. ఈమేర కు ప్రభుత్వం మంజూరు చేసిన గోకు లాలను సద్వినియోగం చేసుకోవా లని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ ద్వారపురెడ్డి గౌరమ్మ, యేగి రెడ్డి నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజారోగ్యం దృష్ట్యా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు

గుమ్మలక్ష్మీపురం,జనవరి11 :(మేజర్ న్యూస్). ప్రజారోగ్యం దృష్ట్యా సిబ్బంది అందుబాటులో ఉంటూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు వైద్యాధికారులు, వైద్య సిబ్బందిని ఆదేశించారు.తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బంది హాజరు నమోదు పరిశీలించి పిహెచ్సీలో విధులు నిర్వహిస్తున్న తీరుపై ఆరా తీశారు.ఆసుపత్రికి వస్తున్న రోగుల చికిత్సా వివరాలు ఓపి,ఐపి రికార్డులు పరిశీలించారు. మందులు లభ్యత,అత్యవసర చికిత్సకు ప్రాథమికంగా అవసరమైన మందులు,వైద్య పరికరాల పనితీరు,కుక్క,పాము కాటు ఇంజక్షన్ల లభ్యత పరిశీలించారు.వార్డులో చికిత్స పొందుతున్న రోగుల ఆరోగ్య స్థితి అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ లో జ్వర నిర్ధారణ పరీక్షలు,నివేదికలపై ఆరా తీశారు. పిహెచ్సీలో సాధారణ కాన్పులు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు.అనంతరం డాక్టర్ భాస్కరరావు పలు



ఆరోగ్య కార్యక్రమాలపై సిబ్బందితో సమీక్ష జరిపారు. రక్తహీనత నివారణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గర్భిణీ,బాలింతలు,కిశోర బాలికలు ఆరోగ్య ఆరోగ్య శ్రేయస్సుకు సమిష్టి కృషి చేయాలన్నారు.మారుమూల గిరిజన గ్రామాల్లో వైద్య సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు.క్షేత్రస్థాయిలో ఆరోగ్య సమస్యలను సత్వరమే గుర్తించాలన్నారు. అక్కడ ఫీడర్ అంబులెన్స్ ను పరిశీలించి వాటి సేవలపై అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో సిబ్బంది అన్ని వేళల్లో అందుబాటులో ఉండాలని,విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు,డిఎస్ఓ శంకర్,వైద్యాధికారులు డా. బుద్దేశ్వరరావు, డా.అభిలాష్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పి వి టి జి గిరిజనులకు బట్టలు పంపిణీ

డుంబ్రిగుడ, జనవరి 11 మేజర్ న్యూస్:- అరకు సంత బయలు లోని పి వి టి జి కాలనీలో ఉంటున్న మహిళలకు, చిన్నారులకు హెచ్ ఆర్ ఎ సి ఏ రాష్ట్ర ఏజెన్సీ మహిళా విభాగ కె కృష్ణకుమారి ఆధ్వర్యంలో చీరలు,



బట్టలను శనివారం పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిరుపేద గిరిజనులకు ఎంతో కొంత సేవలందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని ఆమె చెప్పారు. ఆ సంఘం ప్రతినిధి సింహాచలం, పివిటిజి మహిళలు పాల్గొన్నారు.

# డ్రోన్ల తయారీ కేంద్రం ఉత్తరాంధ్రకు ఓ మణి కిరీటం

## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

నెల్లిమర్ల, జనవరి 11, మేజర్ న్యూస్: సెంచూరియన్ విశ్వవిద్యాలయం లో డ్రోన్ల తయారీ యూనిట్ ఏర్పాటు ఉత్తరాంధ్రకు ఓ మణికిరీటం వంటిదని కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కితాబునిచ్చారు. శనివారం ఆయన సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో సూపర్ బీ ఏరోనాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రోన్ల తయారీ యూనిట్ ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఇక్కడ డ్రోన్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు వాటిపై అవగాహన కల్పించడంతోపాటు పరిశ్రమలకు, మార్కెట్ అవసరాలను తీర్చడానికి దోహదపడుతుందన్నారు. వ్యవసాయ రంగంలో పురుగుల మందు వాడకాన్ని తగ్గించాలన్నా, వ్యవసాయ సాగు ఖర్చులు తగ్గాలన్నా డ్రోన్ల వినియోగం పెరగాలన్నారు. ఇటీవల ప్రధానమంత్రి నరేంద్రమోడీ డ్రోన్ల వాడకాన్ని పెంపొందించేందుకు పిఎల్ఐ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో డ్రోన్ల హబ్ ఏర్పాటు చేసేందుకు డ్రోన్ పాలసీని తీసుకువచ్చారని అన్నారు. రాష్ట్రంలో పలు ప్రాంతాలలో డ్రోన్ల తయారీ కేంద్రాలను ఏర్పాటు చేసి వాటి వాడకాన్ని పెంపొందించాలన్న ఆలోచనలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నారన్నారు. భవిష్యత్ లో డ్రోన్లకు సంబంధించి ఉత్తరాంధ్రకు సెంచూరియన్ ప్రధాన కేంద్రంగా మారబోతొందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఎన్ఆర్ఐ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు తదితరులు సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన జైరోప్లేన్ (తక్కువ ఎత్తులో ఎగిరే విమానం), ఇ-రిక్షాల తయారీ, కుట్టు యంత్రాల



యూనిట్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎఆర్వీఆర్ ల్యాబ్, 3డి ప్రింటింగ్, ఇతర పరికరాలు, విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు తిలకించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో సాధించిన అభివృద్ధి గురించి విశ్వవిద్యాలయ వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్.రావు వారికి వివరించారు.

**హెల్త్ కేర్ ఆన్ వీల్స్ ప్రారంభం**

ఈ సందర్భంగా సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్త్ కేర్ ఆన్ వీల్స్ వాహనాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ కేవలం బయట ఆసుపత్రులలో వివిధ వైద్య పరీక్షలకు రూ.2వేలు వసూలు చేసే పరిస్థితి ఉండగా ఈ వాహనం ద్వారా కేవలం రూ.200 పలు రకాల వైద్య పరీక్షలు చేసుకునే వీలుందన్నారు. వైద్య సేవల కోసం ఈ వాహనం అన్ని పంచాయతీలలో పర్యటించనుందని వివరించారు.

**అవగాహనా ఒప్పందం**

ముంబయికి చెందిన స్మార్ట్ విలేజి మూమెంట్ సిఇఒ వివేక్ షా సెంచూరియన్ తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్.రాజు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ వర్మ, బెంగుళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ కు చెందిన ప్రొఫెసర్ రాధాకాంత్ పాడి, వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎన్.రావు సతీమణి పద్మ, గ్రామ్ తరంగ్ అండ్ సూపర్ బీ ఏరోనాటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ శివానంద్, యాజమాన్య ప్రతినిధి ఎస్. రవీంద్ర, పలువురు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.





# మండలంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రారంభోత్సవం

మునగపాక మేజర్ న్యూస్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శనివారం స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు, ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో నాగవరం, రాజుపేట,, నారాయుడుపాలెం పంచాయతీ శివారు చిన్నోడు పాలెం, టి సరస పల్లి, సిసి రోడ్లు 900 మీటర్లు 30 ఏడు లక్షలు నిధులతో , తోటాడ గవరల అనకాపల్లి, గ్రామాలలో త్రీ కిలో వాట్ సోలార్ సిస్టమను , ఉమ్మలాడలో 2.30 లక్షల రూపాయలతో మినీ గోకులం షెడ్ ను ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక సిసి రోడ్లు డ్రైనేజీలపై దృష్టి పెట్టి అధిక మొత్తంలో నిధులు



మంజూరు చేస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలోమండల టిడిపి, జనసేన అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరుశురాం, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమర శెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ ఆడారి మంజు,ఎంపీడీవో ఎం ఉషారాణి, ఈవో ఆర్ డి ఎం సోమరాజు, జేఈ ఎం. ఎన్. గులాబ్, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ మానస, ఏపీ ఎనర్జీ ఎస్ ఏవో శివ, అనకాపల్లి ఆవకాలవ చైర్మన్ జెకె నాయుడు, మండల కూటమి నాయకులు సూరిశెట్టి శివాజీ, మొల్లేటి గణేష్, అనకాపల్లి ఆవకాల సంఘం వైస్ చైర్మన్ పల్లి రాజు, జనసేన నాయకులు పాలపిని సత్యనారాయణ, ఏవి సత్యనారాయణ ,మొల్లేటి ఆనంద్, పల్లి నర్సింగరావు, కాళ్ళ చంద్రమోహన్, ఎల్లపు సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# డావెన్సీ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు

మునగపాక మేజర్ న్యూస్ జనవరి 11 :మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో ఉన్న డావిన్సీ అంతర్జాతీయ పాఠశాల రెండవ రోజు ఉత్సవ్ 20 25 లో భాగంగా స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో డావిన్సీ అంతర్జాతీయ మేనేజింగ్ డైరెక్టర్ కర్రి సుందరయ్య,డైరెక్టర్ రమణాజీ, కర్రీ స్వామి బాబు ,ప్రిన్సిపల్ మీనా మిశ్రా,సుజాత, ఇంగ్లీష్ టీచర్ అండ్ నాగులపల్లిలో మెడిటేషన్ సెంటర్ అధినేత్రినేటి కార్యక్రమాలు స్విమ్మింగ్ జూనియర్స్ అండ్ సీనియర్స్, స్కేటింగ్, జూడో ,కరాటి అథ్లెటిక్స్ 100 మీటర్స్ ,400 మీటర్స్ రిలే బాల ,బాలికలకు విభాగాలలో పెట్టడం "మంట లేని వంట"జరిగింది. తల్లిదండ్రులకు పాటల పోటీలు పెట్టి గెలిపించిన వారికి బహుమతి ప్రధానం చేయడం జరిగింది,ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ చదువు కావాలంటే ఒక చోట , ఆటలు ,పాటలు కావాలంటే మరోచోట వెతుక్కుని ఈ రోజులలో శారీరక మానసిక దృఢత్వంతో ,సాంస్కృతిక కార్యక్రమాలే కాకుండా క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి పట్టణ చదువులకు ఏమాత్రం తీసుపో ని అద్భుతంగా మన పరిసరాల్లోనే ఉండడం మనందరి అదృష్టంగా భావిస్తున్నామని ఇలాంటి ఆలోచనతో ఈ ప్రాంతానికి డావెన్సీ ఇంటర్నేషనల్ స్కూల్ స్థాపించి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకురావడం అభినందనీయమన్నారు.





# రక్తదాన శిబిరానికి విశేష స్పందన

డెంకాడ , మేజర్ న్యూస్ : డెంకాడ మండలం, గుణుపూర్ పేట గ్రామంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు సందర్భంగా అత్యవసర రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ రక్తదాన శిబిరమునకు విశేష స్పందన లభించింది రక్త నిల్వలు




కొరత కారణంగా మరియు తల సేమియా పిల్లలు ,గర్భిణీ స్త్రీల కొరకు ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్. ఇల్తమాష్ తెలిపారు. ఈ సందర్భంగా నెల్లిమర్ల నియోజకవర్గ కో కన్వీనర్ నెయ్యిగాపుల. రఘు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని ప్రతి ఒక్కరు 18 సంవత్సరాల నుండి అందరూ కూడా రక్తదానం చేయొచ్చు అన్నారు ఈ రక్తదాన శిబిరంలో సుమారు 36 మంది యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చే రక్త దానం చేశారన్నారు. సేకరించిన రక్త నిల్వలు విజయ బ్లడ్ బ్యాంక్ రక్తనిధికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్. ఇల్తమాష్, కార్యవర్గ సభ్యులు అనకాపల్లి అశోక్, సాయికుమార్, రాయల్ క్యాబ్స్ శరత్, రఘు, రాము, పి.రఘు, విజయ్, వినయ్, సాయి, విజయ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ పుణ్యమంతుల శివ,తదితరులు పాల్గొన్నారు.

# భావితరాలకు స్ఫూర్తిదాయకం వడ్డే ఓబన్న చరిత్ర

## జిల్లా కలెక్టర్ డా.అంబేద్కర్

విజయనగరం బ్యూరో,మేజర్ న్యూస్ , జనవరి 11: భారత దేశం లో సిపాయిల తిరుగుబాటుకు ముందు స్వతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి తో కలిసి వడ్డే ఓబన్న బ్రిటీష్ వాళ్ళతో వీరోచితంగా పోరాడారని జిల్లా కలెక్టర్ డా బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. విజయనగరం కలెక్టర్ కార్యాలయ మీటింగ్ హాల్ లో శనివారం నిర్వహించిన వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమంలో పాల్గొని వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలంకరణ చేసి నివాళులు అర్పించారు. స్వతంత్ర సమర యోధుడు వడ్డే ఓబన్న చరిత్రను, వీరగాథను భావితరాలు స్మరించే సంకల్పంతో రాష్ట్ర పభుత్వం అధికారికంగా జయంతి కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో రాష్ట తూర్పు కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వి , జిల్లా రెవిన్యూ అధికారి శ్రీనివాస మూర్తి,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి పెంటోజీ రావు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కేపీఎల్- 5 క్రికెట్ మ్యాచ్‌ను ప్రారంభించిన ఆనందపురం సిఐ. సిహెచ్.వాసు నాయుడు

ఆనందపురం జనవరి 11 మేజర్ న్యూస్ :సంక్రాంతి పండుగ పురస్కరించిన ప్రతిఏటా నిర్వహించే క్రికెట్ పోటీలు ఆనందపురం మండలంలో బంటుపల్లి గ్రామపంచాయతీ లో ప్రతి సంవత్సరం సంక్రాంతికి కల్లాలు ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభిస్తారు. క్రికెట్ ప్రారంభోత్సవ పోటీల్లో పాల్గొన్న సేవా నాయుడు ముందుగా టాస్ వేసి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీర మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో ముఖ్యమని ప్రతి ఒక్కరు క్రీడల్లో పాల్గొనాలని రంగాలతో పాటు



క్రీడారంగంలో కూడా ముందుండాలని ఈ సందర్భంగా తెలిపారు.అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్స్ దుర్గా,రాణా తెలిపారు. ఈ క్రికెట్ పోటీలకు విరాళాలు అందించిన స్థానిక సర్పంచ్ కోన శ్రీను పైడిరాజు, భీమిలి నియోజకవర్గం కూటమి పార్టీనాయకులు బంటుపల్లి శ్రీనివాసరావు, బంటుపల్లి సాధు రావు ను సిఐ అభినందించారు. క్రీడాకారులు మరియు స్థానికులుపాల్గొన్నారు.

# ఆరిలోవ రామలింగేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు

## - ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

ఆరిలోవ , జనవరి 11 (మేజర్ న్యూస్) : తూర్పు నియోజకవర్గం 13వ వార్డు అరిలోవ ఆఖరి బస్ స్టాప్ వద్ద శ్రీ రామలింగేశ్వర ఆలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగింది. ఈ



మహోత్సవాలకు ముఖ్య అతిథిగా జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు , సౌత్ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ శ్రేణులు, ఆలయ కమిటీ సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ కు ఘన స్వాగతం పలికి సాలువతో సత్కరించారు. అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో , సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే తో పాటు వంశీకృష్ణ యువసేన అధ్యక్షులు దూళి రఘు, జిల్లా ప్రోగ్రామ్స్ కమిటీ మెంబర్ రవితేజ, బోసు, వివిధ వార్డుల జనసేన అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం జన సైనికుని జన్మదిన వేడుకలో వంశీకృష్ణ పాల్గొని కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థులు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందిపుచ్చుకోవాలి

## క్రీడలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి... పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష





పలాస జనవరి 11 మేజర్ న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని,క్రీడలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ జూనియర్ బాల బాలికల క్రీడా పోటీలు శనివారం నిర్వహించారు.జాతీయ టెన్నికాయిట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పి.తవిటయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలాస ఎమ్మెల్యే గౌత శిరీష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు ఉపయోగించుకొని విద్యార్థులు క్రీడలలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని దానికి అవసరమైన ఏర్పాట్లను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. క్రీడాభివృద్ధికి సంబంధించి సంఘ పెద్దలు తమ దృష్టికి తీసుకువచ్చిన అంశాలను ప్రభుత్వం వద్ద ప్రస్తావించి వాటిని అమలు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు మాట్లాడుతూ ఎందరో ఈ మైదానంలో సాధన చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించారని గుర్తు చేశారు.వారి అడుగులు జడల్లో నడిచి విద్యార్థులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు బడ్డ నాగరాజు,పలాస కాశీబుగ్గ జంట పట్టణాలకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం మల్లేశ్వర రావు,మాజీ ప్రిన్సిపల్ మజ్జి.పున్నయ్య, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి పీరికట్ల విఠల్ రావు,వార్డు కౌన్సిలర్ జోగ త్రివేణి మల్లేష్, 31 వ వార్డు ఇంచార్జ్ కొరికాన. శంకర్ రావు, తెదేపా నాయకులు రవిశంకర్ గుప్తా, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కి తారక్,ఎంఈఓ సిహెచ్ శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శి కే సత్యనారాయణ,జిల్లా టెన్నీకాయిట్ కార్యదర్శి ఎస్ వి జోగారావు,రాష్ట్ర అథ్లెటిక్ టెక్నికల్ కమిటీ చైర్మన్ కే హరిబాబు,వ్యాయామ ఉపాధ్యాయులు సిహెచ్ పద్మలోచన,కే పద్మనాభరెడ్డి, ఎస్ రామారావు,పి గజేంద్రరావు,ఎస్ చంద్రశేఖర్, మున్నా,సీనియర్ క్రీడాకారులు తిరుమలరావు,సప్ప చిరంజీవి,దామోదర్,దిలీప్, పిడి రాజు,ఎన్.సి.సి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి జిల్లా అధికార ప్రతినిధిగా బమ్మిడి దుర్యోధన రావు

పలాస జనవరి 11 మేజర్ న్యూస్:వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బోలోపేతానికి వైసీపీ అధిష్టానం క్షేత్రస్థాయిలో కృషి చేస్తుంది.జిల్లా పార్టీ కమిటీలను నియమించడంలో మరింత ముందుకు సాగుతోంది.ఈ నేపథ్యంలో వైఎస్ఆర్ సిపి శ్రీకాకుళం జిల్లా కమిటీలో యువతకు పెద్దపీట వేస్తూ పార్టీలో వారికి అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపిస్తోంది.ఇటీవల విడుదల చేసిన వైయస్సార్సీపి జిల్లా కమిటీలో పలాస మండలం చినంచల ఎంపీటీసీ,యువ ఇంజనీర్ బమ్మిడి దుర్యోధనరావుకు వైసిపి జిల్లా అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల పలాస నియోజకవర్గంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.వైసిపి ఆవిర్భావం నుంచి దుర్యోధన రావు పార్టీ జెండాను మోస్తూ క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి ఆయన శ్రమించారు.తనకు జిల్లా అధికార ప్రతినిధిగా ప్రాతినిథ్యం కల్పించడం పట్ల వైసీపీ



జాతీయ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తో పాటు జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్,రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని బమ్మిడి దుర్యోధనరావు పేర్కొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో

## భోగి, సంక్రాంతి, కనుమ మహోత్సవములు



భీమునిపట్నం, జనవరి 11, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో తేదీ 13 నుండి 15 వ తేదీ వరకు భోగి, సంక్రాంతి, కనుమ మహోత్సవములు నిర్వహిస్తున్నట్లు ఆలయ వంశపార్య అర్చకులు ఆర్. సింగరాచార్యులు స్వామి, ఎక్సక్యూటివ్ అథారిటీ,శ్రీ లక్ష్మి నరసింహస్వామి దేవస్థానం వారు శనివారం ఓ ప్రకటన లో తెలిపారు. 13 వ తేదీ భోగి నాడు శ్రీ భూ నారాయణుల కళ్యాణం, 14 వ తేదీ సంక్రాంతి నాడు మహనివేదన దీప హారతి, 15 వ తేదీ కనుమ నాడు రజిత గోపూజ జరుగుతుందని తెలిపారు. కావున భక్తులు ఉత్సవంలో పాల్గొని స్వామి సేవించి తీర్థప్రసాదాలు సేకరించాలని కోరారు.

# గాజువాకలో జర్నలిస్టుల సంక్రాంతి సంబరాలు

## - ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు





గాజువాక ,మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు గాజువాక శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సంక్రాంతి సంబరాలు వేడుకగా సాగాయి. గాజువాక శాఖ అధ్యక్షుడు కొయిలాడ పరుశురాం ఆధ్వర్యంలో జరిగిన సంబరాల్లో భాగంగా గాజువాక, పెదగంట్యాడ, కూర్మన్నపాలెం, అగనంపూడి, ఉక్కునగరం, అక్కిరెడ్డిపాలెం, మల్కాపురం, సింధియా ప్రాంతాలలో పనిచేస్తూ సంఘంలో సభ్యులుగా ఉన్న అందరికీ నిత్యావసర సరుకులను సంక్రాంతి కానుకగా అంద జేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉత్తరాంధ్ర జర్నలిస్టు ఫ్రంట్ అధ్యక్షులు డాక్టర్ ఎం.ఆర్.ఎన్ వర్మ పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే గుర్తింపు పొందిన యూనియన్ ఏపీయూడబ్ల్యూజే అని కొనియాడారు.జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ పార్టీలకు అతీతంగా జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడుతున్న ఏకైక సంస్థ ఏపీయూడబ్ల్యూజే అని అన్నారు. గాజువాకలో ఏపీయూడబ్ల్యూజేని బలోపేతం చేయడంలో పరశురాం ఎంతో కృషి చేస్తున్నారని జర్నలిస్టుల సంక్షేమానికి ఆయన సేవలు అభినందనీయమన్నారు. గాజువాకలో ప్రజాసమస్యలపై నిత్య విద్యార్థిలా వర్కింగ్ జర్నలిస్టులందరూ స్థానిక సమస్యలపై అధ్యాయనం చేస్తూ వాస్తవాలను ప్రభుత్వానికి తెలియపర్చేలా ఉండాలని అన్నారు. బ్లాక్‌మెయిల్ దందాలకు పాల్పడే వారిని మీరే కట్టడి చేయాలని హితవు పలికారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రాము మాట్లాడుతూ సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు పరశురాంతో పాటు శేషు, కృష్ణ,లీలా ప్రసాద్, గోవింద్,కృష్ణశ్రీ, సురేష్, మనోజ్,రవి ఎంతో శ్రమించారని ఏపీయూడబ్ల్యూజే తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. గాజువాకలో అందరూ ఒక కుటుంబంలా యూనిటీగా వున్నప్పుడే ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో ఘనంగా నిర్వహించే అవకాశం వుంటుందని అన్నారు. ఈ సందర్భంగా గాజువాక ఏపీయూడబ్ల్యూజే సభ్యులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ సంక్రాంతి కానుకలు బిర్యానీరైస్ 3 కేజీలు, మినపప్పు 2 కేజీలు, శెనగపప్పు 2 కేజీలు, అయిల్ 2 లీటర్లు, గోదుమ పిండి కేజీ, మైదాపిండి కేజీ, గోదుమ నూక కేజీ, నెయ్యి, మసాల సామానులు గల సుమారు రూ.1500 కిట్స్‌ను అతిధులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రమోహన్, హరినాథ్, విశాఖజిల్లా ప్రధాన కార్యదర్శి రామ చంద్రరావు, సహకారం అందించిన దాతలు రైజ్ హాస్పటల్ ఎండీ అవినాష్, కోరాడ శ్రీనివాసరావు, మజ్జి మాలినాయుడు, రామ్మోహన్ నాయుడు, భాస్కరరావు, పుర్రె సురేష్, దినకరన్, ఇన్వాస్ శ్రీనివాస్,కాతా బాలకృష్ణ, పవన్ సాయి హాస్పటల్ ఎండీ రాము, బాల డిజిటల్స్, పొలిమర శెట్టి శ్రీనివాసరావు ఏపీయూడబ్ల్యూజే గాజువాక అధ్యక్షులు పరశురాం వారికి కృతజ్ఞతలు తెలిపారు.సంఘ ప్రతినిధులు గౌరవ సలహాదారులు కాండ్రేగుల కృష్ణ శ్రీ, సూరిశెట్టి జగదీష్,సూరిశెట్టి భాస్కరావు, గౌతమ్, మూర్తి, ప్రకాష్, శ్రీను, అర్జున్, దాస్, చంద్రమౌళి, బాబు, చిన్నా, శ్రీనివాసరావు, రత్నం, శారద, రామచంద్ర అధిక సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి సన్నిధిలో వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

గాజువాక, మేజర్ న్యూస్ : జీవీఎంసీ పరిధి 65వ వార్డు వాంబే కాలనీలో వెలసిన శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం నాడు ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో దాడి నాగ అప్పారావు, సూర్యకాంతం, రామ్మోహన్, నీలిమ ఆర్థిక సహాయంతో భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఆలయ కమిటీ వారు హాజరయ్యి అన్న సమారాధన ప్రారంభించారు. ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి పూజా



కార్యక్రమాలను దిగ్విజయంగా జరిపించిన ఆలయ ప్రధానార్చకులు ప్రదీప్ చంద్ర, తాతాచార్యులకు పోలీస్ సిబ్బందికి జీవీఎంసీ సిబ్బందికి ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు ఆలయ కమిటీ వారు తెలియజేశారు. స్వామివారి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని 13వ తేదీ గోదాదేవి కళ్యాణం ఉదయం నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంటకోట రాజు, గొరుసు రామలక్ష్మి, మాత మాత పద్మ, భవాని, కనక, బొబ్బిలి స్వాతి, శరగడం సావిత్రమ్మ, లక్ష్మమ్మ, చిన్నమ్మలు, నాగమణి, లత, రమ, గౌరీ, బుజ్జి, హిమజ, కల, నా పేరు తెలియదు కృష్ణవేణి, లక్ష్మి, పుష్ప మరియు ఆలయ కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# సిసి రోడ్లు ప్రారంభించిన -ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు



పరవాడ జనవరి11, మేజర్ న్యూస్: పెందుర్తి నియోజకవర్గం లో పరవాడ మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతానని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు .శనివారం మండలంలో పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో వాడచీపురుపల్లి పంచాయతీలో దళయ పాలెం, నరసాపురం, పోల్రెడ్డి పాలెం, తారకరామయ్య కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ప్రారంభించారు. అనంతరం నాయుడుపాలెం పంచాయతీలో వెంకటపతి పాలెం, హస్తినాపురం, దండి నాయుడు ఊరులలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా పంచకర్ల మాట్లాడుతూ మూడు నెలల క్రితం రాష్ట్రంలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా శ్రీకారం చుట్టినా అభివృద్ధి పనులు నేడు కార్యరూపం దాల్చటంతో నిజంగానే పల్లె ప్రాంతల్లో నేడు పండుగ వాతావరణం కనిపిస్తుందని పంచకర్ల రమేష్ బాబు అన్నారు.గత ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్రామాల్లో ఉన్నటువంటి మౌలిక సదుపాయాలను, సిసి రోడ్లను, ప్రతి ఇంటికి మంచినీరు అందించే బాధ్యత తీసుకుందని దీనిలో భాగంగా నూతనంగా వేసినటువంటి సిమెంట్ రోడ్లను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ అధికారులు డిఈ రమణారావు, మండల పరిషత్ ఏ ఇ ,మాజీ ఎంపీపీ మాసరపు అప్పలనాయుడు,మాజీ జడ్పిటిసి పైల జగన్నాధ రావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఈ బోనంగి సర్పంచ్ బొద్దపు శ్రీనివాసరావు,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వియ్యపు చిన్న, పరవాడ సర్పంచ్ సిరపరపు నాయుడు, వాడ చీపురుపల్లి సర్పంచ్ శివ లంక లక్ష్మి, నాయుడుపాలెం సర్పంచ్ కుంద్రపు వరలక్ష్మి,బండారు అప్పలనాయుడు,స్థానిక నాయకులు, పరవాడ మండలం ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వాడచీపురుపల్లి పిహెచ్సిని అభివృద్ధి చేస్తా

## ఎమ్మెల్యే పంచకర్ల రమేష్



పరవాడ, జనవరి11, మేజర్ న్యూస్: వాడ చీపురుపల్లి పీహెచ్సీ ని అభివృద్ధి చేస్తారని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు శనివారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలో వైద్యం నిమిత్తం వస్తున్నా రోగులు యొక్క వివరములు, మౌలిక సదుపాయాలు కల్పన విషయమై డ్యూటీ డాక్టర్ ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపీపీ మాసరపు అప్పలనాయుడు, మాజీ జెడ్పిటిసి పైలా జగన్నాధం, విశాఖ ఉమ్మడి రూరల్ జిల్లా కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు,గ్రామ సర్పంచు లక్ష్మి, అనిల్ మొదలగు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో మినీ గోకులాలు ప్రారంభోత్సవం

అనకాపల్లి ప్రతినిధి, జనవరి 11, మేజర్ న్యూస్: మినీ గోకులాలు రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి జీవం పోస్తాయని యలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ కుమార్ అన్నారు. మునగపాక మండలం ఉమ్మాలాడ గ్రామంలో ఉపాధి హామీ పథకం రూ.2.30 లక్షల నిధులతో నిర్మించిన మినీ గోకులంను ఆయన శనివారం



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపట్టిందని తెలి పారు.జిల్లా పశువర్ధక అధికారి డా. బి. రామ్మో హనరావు మాట్లాడుతూ ప్రభుత్వం మినీ గోకులాల నిర్మాణానికి రైతు షేరు 30 వేలు గా 2.30 లక్షల రూపాయలతో నరేగా నిధులు నుండి అందజే స్తున్నదన్నారు. జిల్లాలో 804 యూనిట్లు జిల్లా కలెక్టర్ మంజూరు చేశారని, అందులో 236 నిర్మాణాలు పూర్తి అయ్యాయన్నారు. మిగిలినవి వివిధ దశలలో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# వేంపాడు ఆయుర్వేద ఆసుపత్రి వైద్యునిగా డాక్టర్ రఘు



నక్కపల్లి, జనవరి 11 మేజర్ న్యూస్: మండలం లోని వేంపాడు ఆయుర్వేద ఆసుపత్రిలో నూతన వైద్య అధికారిగా డాక్టర్ రఘు నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఉదయం వేంపాడు ఆయుర్వేద ఆసుపత్రిలో బాధ్యతలు స్వీకరించారు. గత 16 నెలల నుంచి ఎలమంచిలి ఆయుష్ డాక్టర్ వినయ్ కుమార్ ఇన్చార్జిగా ఎంతో సమర్థవంతంగా బాధ్య తలు నిర్వహించారు. ఆయన స్థానంలో వేంపాడుకు రెగ్యులర్ డాక్టర్ను ఆయుష్ కమిషనర్ నియమించారు. ఆయుష్ వైద్య సేవలను ప్రజలు వినయోగించుకొనున్నారు.

# ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

పలాస జనవరి 11 మేజర్ న్యూస్:మొట్టమొదటి స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ కార్యాలయ భవనంలో శనివారం ఘనంగా నిర్వహించారు.మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావు చేతులు మీదుగా ఓబన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రామారావు మాట్లాడుతూ దేశానికి ఓబన్న అందించిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ దేవరపల్లి ప్రభాకర్ రావు,మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.అలాగే పలాస మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వడ్డే ఓబన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వసంత కుమార్,మండల పంచాయతీ విస్తరణాధికారి మెట్ట వైకుంఠ రావు,మండల పరిషత్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పండగల సందర్భంగా పరవాడ మండలంలో పోలీసులు నిఘా

## శాంతిభద్రతల కోసం ప్రయత్నాలు సహకరించాల్సిందిగా కోరిన సిఐ మల్లికార్జునరావు

పరవాడ జనవరి 11 మేజర్ న్యూస్ :పండగల సందర్భంగా మండలంలో శాంతిభద్రతల కోసం పోలీస్ సిబ్బందికి ప్రజల సహకరించాలని అసాంఘిక కార్యక్రమాల విషయమై పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని స్థానిక సీఐ మల్లికార్జున రావు శనివారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలోని అన్నీ గ్రామాల ప్రజలను సిఐ కోరుతూ పండగ సందర్భంగా మీ గ్రామంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు అనగా పేకాట, గుల్లాట, బల్లాట మరియు కోడి పందాలు మొదలగున వాటికి పాల్పడిన మరియు బహిరంగంగా మద్యం సేవించడం, గొడవలకు పాల్పడడం చేసే వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే పరవాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది అందరూ కూడా ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా 24 గంటలు పరవాడ మండలంలోని ప్రతి గ్రామం మీద ప్రత్యేక నిఘా పెట్టి ఉన్నామన్నారు. కావున ప్రజలు కూడా స్వచ్ఛందంగా పైన తెలిపిన ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు మీ గ్రామంలో జరుగుతుంటే అట్టి వాటి గురించి సమాచారం తెలియజేస్తే తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. అదేవిధంగా పండగ సందర్భంగా వేరే గ్రామాలకు వెళ్లే ప్రజలు ఇంటికి తాళం వేసి వెళ్లేటప్పుడు వారి యొక్క విలువైన వస్తువుల్ని తమతో పాటు తీసుకువెళ్లడం గాని లేదా తమ బంధువులు ఇంటి వద్ద విడిచిపెట్టడం గాని తప్పనిసరిగా చేయవలెనని సూచించారు. ఈ పండగలలో దొంగలు ఎక్కువగా తిరిగే అవకాశం ఉన్నందున విలువైన వస్తువులను బాధ్యతగా భద్రపరుచుకోవాల్సిందిగా కోరుతున్నామని అన్నారు. ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన అనుమానాస్పద వ్యక్తులు గ్రామాల్లో తిరిగిన వెంటనే పోలీస్ స్టేషన్ కానీ హండ్రెడ్ నెంబర్ గాని కాల్ చేయవలసిందిగా ప్రజలను కోరుతున్నామని అన్నారు సంక్రాంతి పండుగను ఆనందోత్సవాల మధ్య ప్రజలందరూ జరుపుకోవాలని అంటూ సీఐ మల్లికార్జునరావు ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎం వి ఆర్



అనకాపల్లి ప్రతినిధి ,జనవరి 11, మేజర్ న్యూస్: ముక్కోటి ఏకాదశి పర్వదినాలు సందర్భంగా పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు, ఎం.వి.ర్,దేమునిగుమ్మం శ్రీ వెంకటేశ్వర, స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు దేవాలయంలోని ముక్కోటీ ఏకాదశి సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీ వారిని అభినందించారుఈ కార్యక్రమంలో బొల్లిశెట్టి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్,డైరీ ఆవిష్కరించిన

# కళా హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి



మాధవధార, జనవరి 11 మేజర్ న్యూస్ : మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండరు,డైరీను ప్రముఖ వైద్యాలయం కళా హాస్పిటల్ లో హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకట రమణమూర్తి చేతులు మీదుగా శనివారం ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పాత్రికేయులు ప్రభుత్వంతో సమానమని ప్రభుత్వ ఆదేశాలు ప్రజలకు నేరుగా తెలిసేది కేవలం పాత్రికేయులు ద్వారానేనని అన్నారు.సమాజ సేవలో ముందుండే జర్నలిస్టుల సేవలు మరువలేనివన్నారు.పాత్రికేయ మిత్రుల సంక్షేమం కోసం ఒక వేదిక ఏర్పాటు చేయడం అభినందనియమని అసోసియేషన్ సభ్యులను అభినందించారు.

### అశ్వ వాహనంపై తిరువీధి సేవలో

# ఊరేగిన వెంకన్న



నక్కపల్లి, జనవరి 11 మేజర్ న్యూస్ : మండలం లోని ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం శ్రీదేవి భూదేవి సమేతంగాఅశ్వ వాహనంపై తిరువీధి సేవలో వెంకటేశ్వర స్వామిని మాడవీధుల్లో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు మధ్య ఊరేగించి తిరువీధి సేవ నిర్వహించారు. అనంతరం ఆలయంలో గోదాదేవి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

# సందడిగా సంక్రాంతి సంబరాలు

పార్వతీపురం, జనవరి 11, మేజర్ న్యూస్ : సంక్రాంతి సంబరాల కార్యక్రమాలు ఔరా అనిపించాయి.సంస్కృతీ, సాంప్రదాయ కళా నృత్యాల ప్రదర్శనలు అందరినీ అలరించాయి. కళాభిమానుల ఉత్సాహం ఉరక లేసింది. గిరిజన, పౌరాణిక, ఏకపాత్రాభినయం, జానపద, కూచిపూడి, థింసా బృంద నృత్యాల కళా స్ఫూర్తి వెల్లివిరిసింది. జబర్దస్త్ నటుడు శాంతి కుమార్ హాస్య మిమిక్రీ నవ్వులనుపూయించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాల వేడుకలను శనివారం సందడిగా ప్రారంభమయ్యాయి. జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ దంపతులతో పాటు ఇతర శాఖల జిల్లా అధికారులు ఆద్యంతం ఆసక్తిగా తిలకించారు. సాంప్రదాయ, సాంస్కృతిక ప్రదర్శనలు గణేశ స్తుతి నాట్య ప్రదర్శనతో జిల్లా కలెక్టర్ దంపతులను స్వాగతాన్ని పలికారు.మక్కువ మండలం వి.బి.పురం సాయి బృందం ప్రదర్శించిన తప్పెట గుళ్ళు, పూర్ణిమ, దేవిశ్రీ శిష్య బృందం మూషిక వాహన నృత్యాలు, మాధురి, శ్రావణి బృందం స్వాగత కృష్ణా, శాంతినికేతన్ స్కూల్ చిన్నారుల





టం టం పాటకు బృంద నృత్యాలు, అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల కోలాటం అందరినీ ఉర్రూతలూగించింది, పెద్దూరు మర్రపు నారన్నాయుడు ప్రదర్శించిన నారద ఏకాభినయం, సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన థింసా బృంద నృత్యాలు అందరినీ ఉత్తేజపరచాయి. వేయినామాల వాడా...వెంకటేశా బృంద నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘల్లు ఘల్లు జానపద బృంద నృత్యాలు, జబర్దస్త్శాంతి కుమార్ హాస్య మిమిక్రీ నవ్వులనుపోయించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్ర రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక.

### అచ్యుతాపురం ఏపీఐఐసీ స్థలాలను పరిశీలించిన

# రిలయన్స్ అధినేత అనిల్ అంబానీ

అనకాపల్లి ప్రతినిధి, జనవరి 11, మేజర్ న్యూస్: జిల్లాల గల అచ్యుతాపురం ఏపీఐఐసీలో ఖాళీగా ఉన్న స్థలాలను రిలయన్స్ సంస్థ అధినేత అనిల్ అంబానీ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అచ్యుతాపురం



పారిశ్రామిక ప్రాంతానికి విచ్చేసిన రిలయన్స్ అధినేత అనిల్ అంబానీ కి స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ స్వాగతం పలికి తమ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని అంబానీని కోరారు అనంతరం ఏపీఐఐసీ అధికారులుతో అనిల్ అంబానీకి ఏపీఐఐసీ లో ఖాళీగా ఉన్న అనేక స్థలాలను పరిశీలించారు.

# గుడివాడ పంచాయతీలో అక్రమణలు తొలగింపు



రావికమతం జనవరి 11 మేజర్ న్యూస్: మండలంలో గుడివాడ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమి ఆక్రమణలు శనివారం రెవెన్యూ అధికారులు తొలగించారు. ఈ గ్రామ సర్వే నెంబర్ 338-2 లో 15 సెంట్ల కొండ పోరంబోకు భూమిని పిల్లవానిపాలెం గ్రామానికి చెందిన బి. అప్పారావు ఆక్రమించుకొని కంచె వేసారని గ్రామస్తులు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు తాసిల్దార్ వెంకటరమణ సర్వే, రెవెన్యూ సిబ్బందిచే విచారణ జరిపించారు. దీనిలో భాగంగా అప్పారావు ఆక్రమణ వాస్తవమేనని గుర్తించారు. తాసిల్దార్ ఆదేశాల మేరకు కంచెను తొలగించారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తాసిల్దార్ వెంకటరమణ హెచ్చరించారు.

# కుస్తీలో ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటికి ఎంపికయిన ఏయూ క్రీడాకారులు

ఆంధ్రాయూనివర్శిటి, జనవరి 11 మేజర్ న్యూస్ :ఆంధ్రాయూనివర్శిటి క్రీడాకారులు అల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటి మహిళలు కుస్తీ పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ.పల్లవి క్రీడాకారిణిలను అభినందించారు. ఈపోటీలు ఈనెల 14 నుంచి 19 వరకు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటి మహిళల కుస్తీ పోటీలు గురు కాశీ యూనివర్శిటిలో జరుగుతాయన్నారు. కుస్తీ పోటీల్లో పాల్గొంటున్న




క్రీడాకారిణిలు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ చీపురుపల్లి, జి. దేవి, కుమారి సింగ్, వి. లావణ్య ఎంఆర్ కాలేజ్ నుంచి కె.పి.డి. ప్రవల్లిక, సత్యారామ కాలేజ్ నుంచి బి. శుభద్ర పాల్గొంటారన్నారు. ఎంపికయిన క్రీడాకారులు ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటి కుస్తీ పోటీల్లో ప్రతిభ సాధించి వర్సిటికి పేరు తీసుకురావాలని ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ దూరవిద్యా కేంద్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దొరబాబు, కోచ్ బి. జ్యోతిక పాల్గొన్నారు.

# వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడుగా పైల చిట్టి



పలాస జనవరి 11 మేజర్ న్యూస్:వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడుగా పైల వెంకటరావు(చిట్టి)ను వైసీపీ కేంద్ర కార్యాలయం ప్రకటించిందని పైల వెంకటరావు చిట్టి శనివారం తెలిపారు.పైల చిట్టి గతంలో వైసీపీ పలాస మండల అధ్యక్షుడుగా,మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడుగా పని చేశారు.తనకు జిల్లా ఉపాధ్యక్షుడుగా ప్రకటించి నందుకు గాను వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి,వైసీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్,మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు పైల వెంకటరావు (చిట్టి)ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వైసిపి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎంపికైన పైల చిట్టి కు పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, మండల మాజీ సచివాలయం అధ్యక్షుడు దువ్వాడ రవి కుమార్,వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అభినందనలు తెలిపారు.

# వైకుంఠ ఏకాదశి మహోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



అరిలోవ, జనవరి 11 మేజర్ న్యూస్ : తూర్పు నియోజకవర్గం అరిలోవ చివరి బస్ స్టాప్ వద్ద శ్రీ రామ లింగేశ్వర ఆలయంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు సందర్భంగా జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు దక్షిణ శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఆలయంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి గెడ్డం మురళీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ ని జనసేన పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాల తో సుభిక్షంగా ఉండాలని ఆకాం క్షించారు కార్యక్రమంలో వంశీకృష్ణ యువసేన అధ్యక్షులు రఘు వివిధ వార్డుల జనసేన అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం జన సైనులికుని జన్మదిన వేడుకలో పాల్గొని కేక్ తినిపించి శుభా కాంక్షలు తెలిపారు.

# తిరుపతి ఘటనలో మృతి చెందిన నాయుడుబాబు కుటుంబాన్ని పరామర్శించిన చింతకాయల విజయ్

**ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులకు సంఘీభావం తెలిపిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

**- ప్రభుత్వం, టీడీపీ, టీటీడీ సహకారంతో నాయుడుబాబు కుటుంబానికి ఆర్థిక, ఉపాధి భరోస.**

నర్సీపట్నం జనవరి 11 మేజర్ న్యూస్: తిరుపతి ఘటనలో మృతి చెందిన బొడ్డేటి నాయుడుబాబు కుటుంబాన్ని నర్సీపట్నం మున్సిపాలిటీ పెద బొడ్డేపల్లి గ్రామంలో పరామర్శించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల విజయ్. కుటుంబ సభ్యులకు ఓదార్పు చెబుతూ, వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆ కుటుంబానికి ధైర్యంగా నిలిచి తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ నాయుడుబాబు లేని లోటు వారి కుటుంబానికి తీరనిదని, అయితే పార్టీ తరపున వారికి పూర్తి అండగా ఉంటామని తెలిపారు. నాయుడుబాబు తెలుగుదేశం పార్టీలో కీలక కార్యకర్తగా ఉండి అనేక సేవలు అందించారని గుర్తుచేశారు. తిరుపతి ఘటనలో నాయుడుబాబు ప్రాణాలు కోల్పోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. కుటుంబానికి రూ. 25 లక్షల నష్టపరిహారం ప్రభుత్వంనుంచి అందిస్తామని, అదనంగా తెలుగుదేశం పార్టీ తరపున రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు.అలాగే, టీటీడీ వారి కుటుంబానికి ఒకరికి ఉద్యోగం అందజేయాలని నిర్ణయించిందని చెప్పారు. ప్రభుత్వం, టీటీడీ, పార్టీ నుంచి అందే అన్ని సదుపాయాలు వారికి చేరేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, రాజుల నాయుడు, రెడ్డప్పల నాయుడు, బొడ్డేపల్లి టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా వేల్పుల వీధి గౌరీ పరమేశ్వరుల సారె ఊరేగింపు



అనకాపల్లి, జనవరి 11, మేజర్ న్యూస్: పట్టణంలో 171 సంవత్సరాల చరిత్ర కలిగిన, ప్రసిద్ధి చెందిన వేల్పుల వీధి శ్రీ గౌరీ పరమేశ్వరి మహోత్సవం ఈ నెల 18 తేదీ శనివారం నిర్వహించనున్న సందర్భంగా శనివారం సారె ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేల్పుల వీధి మహిళలందరూ ఇంటి వద్ద తయారు చేసి తెచ్చిన వివిధ రకాల పిండి వంటలను గౌరీ పరమేశ్వరులకు సమర్పించి సారి ఊరేగింపును పురవీధులలో పాటు పట్టణ మెయిన్ రోడ్డు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ వాకాడ బాబు, కార్యదర్శి మద్దాల నూకరాజు, కోశాధికారి వేల్పుల గణేష్, ఉత్సవ కమిటీ సభ్యులు, వేల్పుల వీధి పెద్దలు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ స్వామి వివేకానంద జయంతోత్సవాలు అంగరంగ వైభవంగా....

విశాఖపట్నం, జనవరి 12వ తేదీ, స్వామి వివేకనంద జయంతి పురస్కరించుకొని, వివేకానంద సంస్థ వారు ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమాలు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈరోజు సేవా కార్యక్రమాల్లో భాగంగా ఆంధ్ర, తెలంగాణ( ఉమ్మడి రాష్ట్రాల) రౌండ్ టేబుల్ సంస్థ చైర్మన్ శ్రీ మక్బుద్ అహ్మద్ గారు వివేకానంద ట్యూషన్ విద్యార్థిని, విద్యార్థులకు 6 సైకిళ్లను అందించారు. ఈ సందర్భంగా లీడర్ దినపత్రిక వ్యవస్థాపకులు. రమణమూర్తి గారు, వివేకనంద సంస్థ గౌరవ అధ్యక్షులు డాక్టర్. జహీర్ అహ్మద్ గారు, యువ నాయకులు ద్రోణం రాజు. శ్రీ వాత్సవ్. రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా. రాజీవ్ గాంధీ గారు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మక్బుద్ అహ్మద్ గారిని, రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు సందీప్ రెడ్డి గారిని అభినందిస్తూ వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం మాతృమూర్తులు అందరిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొల్లి సింహాచలం గారు, వివేకానంద సంస్థ అధ్యక్షులు అప్పారావు, వివేకానంద సభ్యులు మరియు మహిళా సభ్యులు పాల్గొన్నారు.



## అనకాపల్లి ఓఎస్సీ, శిశు గృహాల నిర్వహణపై హర్షం

### - రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ ఉమా

అనకాపల్లిలో, జనవరి 11, మేజర్ న్యూస్: అనకాపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన వన్ స్టాప్ సెంటర్ (ఓఎస్సీ)ని రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్, విశాఖపట్టణానికి చెందిన గెడ్డం ఉమా శుక్రవారం ఆకస్మికముగా సందర్శించారు. ఈ సంధర్భంగా ఆమె రికార్డులు, మౌలిక వసతులను పరిశీలించి తగు సూచనలు జారీ చేసారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని



ఓఎస్సీల పనితీరును ప్రత్యేకంగా పరిశీలిస్తున్నట్లు ఆమె చెప్పారు. నూతనముగా ఏర్పాటు అయిన వన్ స్టాప్ సెంటర్, శిశు గృహల పనితీరుపై ఆమె హర్షం వ్యక్తం చేసారు. అనంతరం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారిత జిల్లా అధికారిణి కార్యాలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమములో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి కే అనంతలక్ష్మీ, సెంట్రల్ అడ్మినిస్ట్రేషన్ ఓఎస్సీ ఎంవీ మంజులవాణి, నోడల్ ఆఫీసర్ ఎల్ సుజాత, లైజనింగ్ అధికారిణి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కిట్లు పంపిణీ చేసిన సిడిపిఓ రాజ్యలక్ష్మి

బాడంగి.జనవరి 11. (మేజర్ న్యూస్): స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో రామభద్రపురం, బాడంగి, తెర్లాం మండలాలకు చెందిన అన్నీ అంగన్వాడి కేంద్రాలకు శుక్రవారం సిడిపిఓ కే రాజ్యలక్ష్మి చేతులు







మీదుగా మెడికల్ కిట్లను అంగన్వాడి వర్కర్స్ కు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అంగన్వాడి కేంద్రాల ద్వారా చిన్నారులకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను పౌష్టికాహారం అందిస్తుందని దానిలో భాగంగా ఈ మెడికల్ కిట్లను పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు వీటిని అంగన్వాడీ వర్కర్స్ అంతా సద్వినియోగం చేసుకొని ఆయా అవసరాలకు చిన్నారులకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు వినియోగించాలని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఆమెతోపాటు మూడు మండలాలకు చెందినా అంగన్వాడి సూపర్వైజర్లు అంగన్వాడి వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి కృషి..

### - మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్

నరసన్నపేట జనవరి 11 మేజర్ న్యూస్ : నరసన్నపేట మేజర్ పంచాయితీ పారిశుధ్య కార్మికులకు సంక్రాంతి సందర్భంగా నూతన వస్త్రాలు, సబ్బులు, కొబ్బరి నూనె కేన్లను అందించిన మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్. పారిశుధ్య కార్మికులకు ప్రతి ఏటా గ్రామపంచాయతీ ఈ సామాన్లను అందిస్తుందని, అందరి క్షేమానికి విధులు నిర్వహించే వీరి సంక్షేమానికి మేజర్ పంచాయతీ అవసరమైన చర్యలు చేపడుతుందని ఈ సందర్భంగా సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మేజర్ పంచాయతీ ఈవో పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా సర్పంచ్ వెంకట బానోజీ నాయుడు

రణస్థలం, జనవరి 12, మేజర్ న్యూస్:ఎచ్చెర్ల నియోజకవర్గం అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అయితే అందులో మొదటి స్థానం రణస్థలం పంచాయతీ ఉండాలనీ నిరంతరం శ్రమిస్తున్న ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ



నాయుడు గత పది సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని భావరాజు పాలెం డ్రైనేజీ వ్యవస్తను పూర్తిగా సరిదిద్దిన ఘనత భానోజీ నాయుడు దే అని కొనియాడుతున్న పంచాయతీ ప్రజలు వరకు ఎన్నడూ లేని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ, ప్రజలలో మమేకమై వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వెన్నంటే ఉండి వారు అవసరాలను తీరుస్తున్నటువంటి భ్యానోజినాయుడికిఅతి తక్కువ కాలంలో ప్రజల్లో మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారు. రణస్థలం పంచాయతీని రాష్ట్ర స్థాయిలో ప్రధమముగా చేయడమే తన ధ్యాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకటరమణ, ఎక్స్ సర్పంచ్ మహాదాస రమణయ్య, వార్డ్ నెంబర్ పెద్ది చిన్నారావు, పులుపు వెంకటరావుగారు, పులప అప్పారావు, అప్పల నర్సయ్య, కార్యకర్తలు యువత యూత్ పాల్గొన్నారు.

### ఏ. పి. ఎన్.. జీవో క్యాలెండరు ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోళ్ల

లక్కవరపుకోట జనవరి :మండల కేంద్రం లోని టీడీపీ కార్యాలయం లో ఏ పీ ఎన్ జి ఓ న్యూ ఇయర్ కేలండర్ ని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి శనివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగులు కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచారని వారి సమస్యల పరిష్కరానికి రాష్ట్ర ప్రభుత్వము కట్టుబడి ఉందని ప్రభుత్వము శక్తివంతంగా పనిచేసేందుకు ఉద్యోగుల సహకారం ఎంతో అవసరం అని పేర్కొన్నారు అందరం కలిసి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలి అని అన్నారు ఈ కార్యక్రమం లో కొత్తవలస ఎన్ జి ఓ తాలూకా అధ్యక్షులు జె. వి. ప్రసాదరావు, జనరల్ సెక్రటరీ డి. శ్రీనివాస్, అసోసియేషన్ ప్రెసిడెంట్ రామలక్ష్మణ్, పెన్షనర్లు అధ్యక్షులు కె. వెంకటేశ్వరావు, జాయింట్ సెక్రటరీ భాగ్యలక్ష్మి,, సభ్యులు వెంకట రమణ, సత్యారావు, శంకరావు, ప్రశాంతి, ప్రమీల పాల్గొన్నారు.

# బ్రెయిన్ డెడ్‌తో బాధపడుతున్న ప్రసాద్

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తున్న సర్పంచ్ రఘు

పూసపాటిరేగ, జనవరి 11, మేజర్ న్యూస్: కష్టకాలంతోపాటు ఆపద సమయంలో తాను అండగా ఉన్నాను అంటూ తాతృత్వం చాటుకుంటున్నాడు ఆ యువ సర్పంచ్. సర్పంచ్ కాకముందే ఆ పంచాయతీలో ఉన్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు తన సొంత సొమ్ముతో ఇంటింటి కొళాయిలు వేసి అపర భగీరథుడుగా 12 ఏళ్ల కిందటే పేరు తెచ్చుకున్న ఆ సర్పంచ్ తాజాగా పంచాయతీలో ఎవరికి ఏ కష్టమొచ్చినా తానున్నానంటూ ఆర్థిక సాయం చేయడమే కాకుండా పంచాయతీకి ఆదర్శంగా నిలుస్తున్నారు.ఆయనే పూసపాటిరేగ మండలంలోని కొవ్వాడ పంచాయతీకి చెందిన కోట్ల రఘు.



గత పుష్కరకాలం కిందట కొవ్వాడ పంచాయతీలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా బాధించేది. గ్రామంలో చేతు బోర్లు గానీ, కుళాయిలు కానీ అప్పట్లో ఉండేవి కాదు. పంచాయతీకి చెందిన మహిళ అంతా కిలోమీటర్ దూరంలో ఉన్న వ్యవసాయ బోర్లు వద్దకు వెళ్లి తాగునీటిని తెచ్చుకునే పరిస్థితి ఉండేది.సమస్యను తెలుసుకున్న రఘు మహిళలు పడుతున్న నరకయాతనను చూసి చలించి అప్పట్లో రూ.2 లక్షల తో ఇంటింటి కుళాయిలను వేసి అపర భగీరధుడిగా తన దాతృత్వాన్ని దాటుకున్నారు. అంతేకాకుండా పంచాయతీ పరిధిలో ఏ నీరు పేద చనిపోయిన వారి కుటుంబానికి బియ్యం ప్యాకెట్ తో పాటు రూ. 5000 వరకు ఆర్థిక సాయం చేస్తూ తాతృత్వాన్ని చాటుకుంటున్నారు.తాజాగా మూడు రోజుల కిందట గ్రామానికి చెందిన చెర్రీ ప్రసాద్ కు హై బీపీ తో స్పృహ తప్పి పడిపోవడంతో సమీప ఆస్పత్రులకు వెళ్లిన తలక ఆపరేషన్ చేయాలంటూ ఇందుకు రెండు లక్షల వరకు ఖర్చు అవుతుందని చెప్పడంతో ఆ కుటుంబం నిస్సహాహిత స్థితిలో పడిపోయారు. దీనితో సర్పంచు రఘు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తానున్నానంటూ బాధిత కుటుంబానికి రూ.25 వేల వరకు ఇచ్చి తన మానవతావాదాన్ని చాటుకున్నారు. పంచాయితీ



ప్రజలను తన సొంత కుటుంబంగా చూసుకోవడమే తన ముందున్న లక్ష్యమని వారికోసం అందుబాటులో ఉంటూ సేవ చేయడమే తను ముందున్న కర్తవ్యం అని ఈ సందర్భంగా కోట్ల రఘు అన్నారు.

# వనం గుడి వద్ద తాగునీటి బోరు ఏర్పాటు

## గ్రామానికి చెందిన నైదాన తిరుపతిరావు స్వంత విరాళాలతో తాగునీటి బోరు ఏర్పాటు

## లివనం గుడికి వచ్చే భక్తులకు తీరని ఉన్న తాగునీటి ఇబ్బందులు

మక్కువ , జనవరి 11, మేజర్ న్యూస్:- శంబర గ్రామానికి చెందిన దాత ఔదార్యంతో ఉత్తరాంధ్రలో ప్రఖ్యాతగాంచిన శంబర శ్రీ పోలమాంబ అమ్మవారి వనం గుడి వద్ద భక్తులకు తాగునీటి ఇబ్బందులు తీరని ఉన్నాయి. శంబర గ్రామానికి చెందిన నైదాన తిరుపతరావు తన సొంత ఖర్చులతో శ్రీ పోలమాంబ అమ్మవారి వనం గుడి వద్ద తాగునీటి బోరు తవ్విస్తున్నారు. శ్రీ పోలమాంబ అమ్మవారు ఎంతో పేరు ప్రఖ్యాతలు గాంచడంతో అణునిత్యం అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించు కునేందుకు భక్తులు వస్తుంటారు. అంతేకాకుండా ఆదివారం, మంగళవారాల్లో దూర ప్రాంతాల నుండి కుటుంబ సభ్యులతో సైతం భక్తులు వచ్చి శ్రీ పోలమాంబ అమ్మవారిని దర్శించుకుంటారు.





తదుపరి సమీప చెట్లు కింద వంటలు చేసుకుని ఆరగించి, ఈ ప్రాంత అందాలను తిలకిస్తారు. ఈ నేపథ్యంలో ఇలా వచ్చిన భక్తులకు వనం కూడా వద్ద తాగునీటికి ఇబ్బందులకు గురవుతున్నారు. కొంతమంది భక్తులు అయితే తమ వెంట మినరల్ వాటర్ బాటిల్ తో వంటలు వండుకోవడం జరుగుతుంది. అమ్మవారి భక్తులు ఈ విధమైన సమస్యలు ఎదుర్కొంటుండడంతో గ్రామానికి చెందిన నైదాన సూర్య యాదవ్ తండ్రి నైదాన తిరుపతిరావు తమ సొంత విరాళాలతో వనం గుడి వద్ద తాగునీటి బోరుని తప్పిస్తున్నారు. దీంతో భక్తులకు తాగునీటి సమస్య తీరని ఉంది. అంతేకాకుండా పొలం పనులకు వెళ్లే ఈ ప్రాంతీయులు కూడా ఈ తాగునీటి పోరు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామస్తులతోపాటు భక్తులు అభినందిస్తున్నారు.

# ఆన్లైన్లో రూ.1,00,000/- చెల్లించి శాశ్వత సభ్యత్వం పొందిన కోళ్ల రాం ప్రసాద్

లక్కవరపుకోట జనవరి : లక్కవరపుకోటలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆన్లైన్లో రూ.1,00,000/- చెల్లించి తెలుగుదేశం పార్టీ శాస్వత సభ్యత్వాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ప్రస్తుత ఎమ్మెల్యే కోళ్లలలిత కుమారి భర్త అయిన కోళ్ల బాలాజీ అప్పలరాం ప్రసాద్ శనివారం తీసుకున్నారు స్వర్గీయ మాజీ మంత్రివర్యులు కోళ్ల అప్పల నాయుడు కుమారుడిగా రాజికీయాల్లోకి రంగప్రవేశం చేసిన రాంప్రసాద్ 1996 నుంచి 2001 వరకు ఎల్.కోట మండల జెడ్పిటీసీగా, 2006 నుంచి 2011 వరకు ఎల్.కోట మండల ఎంపీపీగా సేవలందిచారు. అనంతరం 2020 నుంచి ఇప్పటి వరకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యవర్గంలో ఆర్గనైజింగ్ సెక్రటరీగా క్రియాశీలకంగా కొనసాగుతున్నారు.

ఈ సందర్భంగా రాం ప్రసాద్ గారు



మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకోవడం చాలా సంతోషంగా ఉందని, తమ కుటుంబం ఎప్పుడు తెలుగుదేశం పార్టీకి కట్టుబడి ఉంటుందని తెలిపారు. 1982లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీలో కొనసాగిన కుటుంబాలలో తమ కుటుంబం కూడా ఒకటని గుర్తుచేశారు. టీడీపీ సభ్యత్వం తీసుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటిన స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు స్థాపించిన టీడీపీలో సభ్యత్వం తీసుకోవడం గర్వంగా ఉందిఅన్నారు అలాగే పరిపాలనదక్షత, భవిష్యత్ విజన్ ఉన్న నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో, యువతకు మార్గదర్శి, పోరాట పటిమతో ముచ్చెమటలు పట్టించే నాయకులు, కార్యకర్తల సంక్షేమం నిధి ఏర్పాటు చేసి, మా యువ తరానికి స్ఫూర్తి గా నిలిచిన జాతీయ టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వంలో ప్రజల కోసం పని చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ

### - ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్

ఆమదాలవలస, జనవరి 11, మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం చిన్న జొన్న వలస గ్రామానికి చెందిన 15 కుటుంబాలకు శనివారం టిడిపి కార్యాలయంలో ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల మేరకు చెరువు గర్భంలో ఉన్న ఇళ్ళను ఇటీవల రెవెన్యూ అధికారులు తొలగించారని, నిరాశ్రయులు అయిన కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఇళ్ల పట్టాలను మంజూరు చేసినట్లు తెలిపారు. ఒక్కో కుటుంబానికి అదే గ్రామంలో 3 సెంట్లు ఇళ్ల స్థలం మంజూరు చేసినట్లు తెలిపారు. ఇళ్ల పట్టాలు మంజూరు చేసిన కుటుంబాలకు గృహాలు నిర్మించుకునేందుకు ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా హౌసింగ్ పథకాన్ని మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇల్లు పట్టాల మంజూరు చేసిన వారందరూ త్వరితగతిన ఇళ్లను నిర్మించుకోవాలని సూచించారు. దీంతో పలు కుటుంబాలు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపద సమయంలో ఆదుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాంబాబు, ఆర్ఐ పప్పల గోవిందరావు, మండల సర్వేయర్ బొడ్డేపల్లి గోపి, వీఆర్వో సంతోష్ ఉన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి కింద చెక్కును అందజేసిన ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన

బొబ్బిలిరూరల్ జనవరి 11: మేజర్ న్యూస్: బొబ్బిలి మండలం, కోమటిపల్లి గ్రామానికి చెందిన శ్రీ బోనెల జయలక్ష్మి అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే ఆర్ ఎస్ ఎస్ కె కె రంగారావు బేబినాయన దృష్టి కి తీసుకువచ్చారు.ఈ మేరకు ఎమ్మెల్యే బేబినాయన సీఎం సహాయనిధి నుంచి రూ80,000/- ల ఆర్థిక సహాయం అందేలా కృషి చేసారు. అనంతరం శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆ చెక్కు ను గౌరవ లిఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెర్లాం గోశాలలు ప్రారంభం

తె ర్లాం జనవరి 11( మేజర్ న్యూస్) మండల పరిధిలోని నందిగాం తె ర్లాం కూ నాయ వలస ఆమిటి పనుకువలస గ్రామాల్లో శనివారం అధికారులు ప్రజా ప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. తె ర్లాం లో ఎం.పి.డి. ఓ రేగి రాంబాబు ప్రజా ప్రతినిధులు నర్పుపల్లి వెంకట నాయుడు వెంకటేశ్వరరావు ఎ.పి. ఓ. కె.సుశీల సత్యవతి లాంచనా ప్రాయంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రేగి రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన గోశాల లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ప్రజా ప్రతినిధులు ఎన్. వెంకట నాయుడు వెంకటేశ్వరరావు ఎ.పి. ఓ. కె. సుశీల పలు సూచనలు సలహాలు అందించారు. అలాగే పశుసంవర్ధక శాఖ అధికారి జే. నరేంద్ర కుమార్ తో పాటు మండల పరిషత్ ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి అధికార ప్రతినిధిగా 'కోట' గోవిందరావు

ఆమదాలవలస, జనవరి 11, మేజర్ న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గా ఆ పార్టీ సీనియర్ నాయకుడు కోట గోవింద రావును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులను శుక్రవారం జారీ చేశారు.



గోవిందరావు ఎంపిక పట్ల ఆ పార్టీ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తనపై నమ్మకంతో అధికార ప్రతినిధిగా నియమించి నందుకు జగన్మోహన్ రెడ్డి కి, రాష్ట్ర పార్టీ సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి, ఉత్తరాంధ్ర రీజినల్ కో ఆర్డినేటర్ విజయ సాయి రెడ్డికి, జిల్లా పార్టీకి అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ కు, శ్రీకాకుళం పార్లమెంట్ పరిశీలకులు తమ్మినేని సీతారాం కు హృదయపూర్వక ధన్యవాదాలను ఈ సందర్భంగా కోట గోవిందరావు తెలిపారు. తనపై విశ్వాసంతో అప్పగించిన బాధ్యతలను తూచా తప్పకుండా, పాటిస్తూ, పార్టీ పురోభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా తమ్మినేని సీతారాం ను ఆయన స్వగృహంలో కోట గోవిందరావు మర్యాదపూర్వకంగా కలుసుకొని కృతజ్ఞతలు తెలియజేశారు.

## మినీ గోకులంను ప్రారంభించిన ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే



కురుపాం సూర్య మేజర్ న్యూస్. కురుపాం మేజర్ పంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల తో నిర్మించిన మినీ గోకులం షెడ్లు ను శనివారం సాయంత్రం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ప్రాంభించారు అనంతరం మండలంలో గల పూతిక వలస గ్రామాల్లో నిధులతో నిర్మించిన గోశాలలను శనివారం నాడు ప్రభుత్వ విప్ %ఒ% కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పాడి రైతులకు ఎన్నో రకాలుగా ఉపయోగపడే పశుసంపదను సంరక్షించే విధంగా కూటమి ప్రభుత్వం గోశాలలను నిర్మిస్తుందని అన్నారు, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఉపాధి సిబ్బంది ఎంపీడీవో ఉమామహేశ్వరి మండల అధికారులు నాయకులు కన్వీనర్ కొండయ్య జనసేన వంశీ రమణమూర్తి శ్రీను రమేష్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు

## రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ స్కూల్ లో సీటీ సాధించిన ఏపీ ఇన్స్టిట్యూట్ విద్యార్థి

శృంగవరపుకోట జనవరి : దేశంలో ఏకైక ప్రతిష్టాత్మకైనా పాఠశాల అలాగే కళాశాలైన రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజ్ ఆర్ఐఎంసి కు మన రాష్ట్రానికి ఉన్న ఏకైక సీట్ ఏపీ ఇన్స్టిట్యూట్ విద్యార్థి గద్దాడ లోహిత్ కుమార్ సాధించాడు ఈ సందర్భంగా కొత్తవలస మరియు %టా%. కోట లోగల ఏపీ ఇన్స్టిట్యూట్ , సూర్యోదయ డిఫెన్స్ కాన్సెప్ట్ స్కూల్ డైరెక్టర్ బి గణేష్ మరియు అధ్యాపకులు శనివారం పాటశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో అభినందించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతు ఏపీపీఎస్సీ బోర్డుచే ప్రతి ఏటా నిర్వహించే జూనియర్ సివిల్ సర్వీస్ ఎగ్జామ్ గా పిలిచే ఈ ఆర్ఐఎంసి ఎంట్రన్స్ ఎగ్జామ్ రాసి మన ప్రాంతం విద్యార్థి ఎంపిక అయ్యి ఏపీ ఇన్స్టిట్యూట్ కి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవడం సంతోషంగా ఉందన్నారు ఈ సందర్భంగా



లోహిత్ కు వారి తల్లిదండ్రులు విశ్వేశ్వరరావు దంపతులకు ఇన్స్టిట్యూట్ అధ్యాపక బృందం సన్మానించారు. ప్రతి ఏటా ఇలా సైనిక్ పాఠశాలలో ఆల్ ఇండియా ర్యాంక్ తెచ్చిన మన ఇన్స్టిట్యూట్ విద్యార్థులు ఇప్పుడు ఆర్ఎంసి లో గల ఏకైక సీటు కూడా సాధించడం ఎంతో సంతోషకరమైన విషయమని ప్రతి విద్యార్థి కూడా ఇలా లోహితులా కష్టపడి చదివి విజయం సాధించాలని గణేష్ ఆకాంక్షించారు.2024 జూన్లో పరీక్ష రాసి డిసెంబర్లో జరిగిన మెడికల్ అలాగే అత్యంత కఠినమైన ఇంటర్వ్యూలో కూడా విజయం సాధించి దేశానికి పెద్ద స్థాయి డిఫెన్స్ అధికారి అయ్యే అవకాశం గల ఈ ప్రతిష్టాత్మకమైన పాఠశాలలో సీటు సాధించినట్లే ప్రతి విద్యార్థి కూడా అదే విధంగా కష్టపడి వాళ్ళ తల్లిదండ్రులకు దేశానికి గర్వకారంగా నిలవాలని డైరెక్టర్ బి. గణేష్ విద్యార్థులు అందరికీ తెలియజేశారు.